నవభూమి
www.navabhoomi.in
6
హైదరాబాద్
శుక్రవారం
07 మార్చి 2025

# దెందులూరు అంగన్వాడి కేంద్రంలో మొక్కలు నాటిన సెక్టర్ సూపర్వైజర్

◆ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా దెందులూరులో మొక్కలు నాటిన సూపర్వైజర్ చిట్టెమ్మ

**దెందులూరు మార్చి 6** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా దెందులూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ పెదపాడు పరిధిలో గల, దెందులూరు మండలం దెందులూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం 6 వ రోజు కార్యక్రమం లో భాగంగా బిడ్డ పేరు మీద మొక్క నాటడం జరిగింది, ఈ కార్యక్రమానికి దెందులూరు సెక్టార్ సూపర్వైజర్ చిట్టమ్మ అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు., ప్రతి బిడ్డ పేరు మీద ఒక మొక్క నాటాలని తెలియజేసారు,పిల్లలకు మంచి అలవాట్లు నేర్పటం, మంచిఆరోగ్యం ,పోషణఅందించాలని, పోషణ వాటికలా ద్వారా అంగన్వాడి కేంద్రాల పరిధి లోని లబ్ధిదారులకు ఆరోగ్యం, పోషణ పొందేలా చూడాలని ..కోరారు. సోమవారప్పాడు గాలాయగూడెం గ్రామాల పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ పద్మభూషణం ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారి పాపలతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏడవ రోజు సందర్భంగా పద్మభూషణం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ఈకార్యక్రమంలో అంగన్వాడిటీచర్లు.సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు



## దెందులూరు హైస్కూల్ కు పూర్వ విద్యార్థులు మైక్ సెట్ సౌండ్ బాక్స్ లు అందజేత



**దెందులూరు మార్చి 6 నవభూమి:** దెందులూరు శ్రీమతి గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాల నందు 1985 86 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు, కొన్ని రోజుల క్రితం, అందరూ కలిసి గెట్ టుగెదర్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసుకున్నారు, హాజరైన విద్యార్థులు అందరూ పాఠశాల అవసరాలకు కావలసిన వసతులు ఏర్పాటు చేద్దామని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో పూర్వ విద్యార్థులు అందరూ కలిసి పాఠశాలకు ఒక మైక్ సెట్ ను రెండు సౌండ్ బాక్సును రెండు కార్డు లెస్ ఫోన్లను, సుమారు రూ 40 వేల రూపాయలతో కొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి మల్లికార్జున రావు కి అందజేసినారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గతంలో చదువుకున్నటువంటి పాఠశాలను గుర్తు పెట్టుకుని అప్పుడు చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి పాఠశాలకు మైక్ సెట్ ని అందించడం అభినందనీయమని అన్నారు.పూర్వపు విద్యార్థులు బి శేఖర్ ఎం యేసు పదం,ఎం వెంకటేశ్వరరావు,ఓ సత్యవతి పి రాజేశ్వరి,ఎం రాధాకృష్ణ,వై శ్రీనివాసరావు పాల్గొని ప్రధానోపాధ్యాయులు వారికి మైక్ సెట్ ను అందజేసియున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల గ్రంథపాలకులు గుళ్ళపూడి వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు, మైక్ సెట్ ను అందించిన పూర్వపు విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రావు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులను అభినందించారు.

## కొవ్వలిలో అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు నాటిన ఏ సిడిపిఓ సునీల్ రాజశేఖర్

అంగన్వాడీల్లో 6వ రోజు మొక్కలు నాటే కార్యక్రమం







**దెందులూరు మార్చి 6 నవభూమి:** అంగన్వాడీ కేంద్రాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చిన్నారులతో కలిసి మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పెదపాడు ప్రాజెక్టు అంగన్వాడి ఏసి డిపిఓ సునీల్ రాజశేఖర్ అన్నారు.ఐసిడిఎస్ పెదపాడు పరిధిలో గల, దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో కోడ్ నెంబర్-159 అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం 6 వ రోజు కార్యక్రమం లో భాగంగా బిడ్డ పేరు మీద మొక్క నాటడం జరిగింది, ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు అదనపు సిడిపిఓ శ్రీ %వీ%. సునీల్ రాజశేఖర్ . సెక్టర్ సూపర్వైజర్ శ్రీదేవి పాల్గొన్నారు. బిడ్డ పేరు మీద ఒక మొక్క నాటాలని తెలియజేసారు,పిల్లలకు మంచి అలవాట్లు నేర్పటం, మంచి ఆరోగ్యం ,పోషణ అందించాలని, పోషణ వాటిక లా ద్వారా అంగన్వాడి కేంద్రాల పరిధి లోని లబ్ధిదారులకు ఆరోగ్యం, పోషణ పొందేలా చూడాలని ..కోరారు, ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కే. శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్త కే. దేవి, సహాయకురాలు-శ్రీదేవి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## నీటి ఎద్దడి లేకుండా రైతును ఆదుకుంటాం: నీటి సంఘం అధ్యక్షులు ఉమామహేశ్వరావు


**ఉప్పలగుప్తం (నవభూమి):** ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రధాన పంట కాలువలో జె సి పి సహాయంతో గుర్రపుడెక్క తీయటం జరుగుతుంది.ఈ కార్యక్రమములో నీటి సంఘ అధ్యక్షులు పోలిశెట్టి ఉమామహేశ్వరరావు,తెలుగు యువత అధ్యక్షులు గొలకోటి చిన్నా,జనసేన నాయకులు సుంకర చిన్నబ్బాయి తథితరులు పాలుగొన్నారు.



## ఆరవ రోజు వైభవంగా

# పెద్దింట్లమ్మ తల్లికి విశేష పూజలు

◆ పెద్దింట్లమ్మవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు







**కైకలూరు (దెందులూరు) మార్చి 6 నవభూమి:** ఆంధ్రప్రదేశ్లోనే ప్రసిద్ధి చెందిన కొల్లేటికోట అమ్మలకే అమ్మగా చల్లని తల్లిగా కొల్లేటి ప్రజల ఆరాధ్య దైవంగా అమ్మలకే అమ్మగా పెద్దింటి అమ్మగా కొల్లేటికోటలో భక్తులకు దర్శనమిస్తున్న పెద్దింటమ్మ తల్లి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కనుల పండుగగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి ఆరవ రోజు కృష్ణా పశ్చిమగోదావరి జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు రావడంతో ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. .పెద్దింట్లమ్మ తల్లి ఆలయ అర్చకులు పరమేశ్వర శర్మ పెద్దింట్లమ్మ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. పలువురు పెద్దింట్లమ్మ అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి పంచామృతాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అష్టోత్తర నామ పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. పెద్దింట్లమ్మ దేవస్థానం ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ దగ్గరుండి భక్తులకు చిన్నారులకు పాలు మజ్జిగ త్రాగునీరు అందే విధంగా భక్తులందరూ అమ్మవారు దర్శించుకునే విధంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు సైతం అమ్మవారి దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా గట్టి చర్యలు తీసుకోవడంతో పెద్దింటి అమ్మ తల్లిని భక్తులు దర్శించుకుని వెళ్తున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు కోలాటం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ పెద్దింట్లమ్మ ఆలయ కమిటీ సభ్యులతోపాటు ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాసరావు దగ్గరుండి అమ్మవారి ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వచ్చిన భక్తులకు పెద్దింట్లమ్మ అమ్మవారి ప్రసాదాన్ని అందిస్తున్నారు

## ఆశ్రమంలో నేటి నుండి 9వ తేదీ వరకు

# వైద్య విద్యపై ఆన్లైన్ వర్క్ షాప్

**దెందులూరు మార్చి 6 నవభూమి:** ఆశ్రం మెడికల్ కాలేజిలో ఈ నెల 7 వ తేదీ నుండి 9 వ తేదేవరకు అనగా రెండు రోజుల పాటు కాలేజీలో వైద్య విద్యను అభ్యసించే వర్ధమాన వైద్య విద్యార్థుల కు ఎండో స్కోపిక్,సైనస్ సర్జరీ, లైవ్ సర్జికల్ అండ్ కేడా వరిక్,హ్యాండ్స్ ఆన్ వర్క్ లో అవగాహన కల్పించేందుకు ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు కాలేజి సి ఈ ఓ కె హనుమంతు రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు,ఆశ్ర%శీ% వైద్య కాలేజీలో వైద్య విద్యను అభ్యసిస్తూ కాబోయే వర్ధమాన వైద్యుల కు ఎండో స్కాపిక్ సైనస్ సమస్యల పై లైవ్ సర్జరీ రెండు రోజుల వర్క్ షాప్ ను %ూా ా ×% ఏ పీ, %ూా ా ×% గోదావరి ఆద్వర్యం లో ఈ ఎన్ తో ఆశ్ర%శీ% మెడికల్ కాలేజి విభాగం ద్వారా నిర్వహించ బడుతుందని సి ఈ ఓ హనుమంతరావు తెలిపారు,ఆశ్ర %శీ% కాలేజీలో జరిగే రెండురోజుల లైవ్ సర్జికల్ వర్క్ షాప్ కు ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణా, ఒరిస్సా, కర్ణాట క,తమిళ నాడు లో నీ వివిధ ప్రాంతాల నుండి 80 నుండి 100 మంది డాక్టర్ లు పాల్గొని ఆధునిక పద్ధతుల్లో ఎం డో స్కోపీక్ సైనస్ వ్యాదుల పై వివిధ ఆధునిక పద్ధతుల ద్వారా నిర్వహించే సర్జరీ లను ఆశ్రమ కాలేజీలో వైద్య విద్యను అభ్యసించే వర్ధమాన వైద్యులకు లైవ్ ప్రాక్టికల్ సర్జారీలను నిర్వహించనున్నారని తెలిపారు,ఈ లైవ్ సర్జరీ వర్క్ షాప్ ఆశ్రమ వైద్య విద్యార్థులు సర్జరీ లలో దిశా నిర్దేశం తో బాటు తమ వృత్తినైపుణ్యత పెంచుకోవడానికి ఎంతగానో దోహద పడతాయని అన్నారు,ఈ వర్క్ షా ప్ కు గౌరవ అతిథిగా ఆశ్రమ కాలేజి మాజీ ప్రొఫెసర్,డాక్టర్ పకీర్ దాస్,డాక్టర్ మేధనాథ్,డాక్టర్ దీపక్ హల్దీపూర్,తో బాటు ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి ప్రముఖ ఈ ఎన్ టీ సర్జన్ లు ఈ వర్క్ షాప్ లో పాల్గొని తమ తమ అధునాతన సర్జికల్ నైపుణ్యతను ఆశ్రమ కాలేజి వైద్య విద్యార్థులతో పంచుకుంటారని సి ఈ ఓ హనుమంతరావు. ఆశ్రమం పిఆర్ఓ ప్రసాద్ తెలిపారు,







## జిల్లాలో ఎక్కడా సాగు,

# తాగునీటి సమస్య తలెత్తకూడదు

◆ అక్రమ నీటి మళ్లింపులేకుండా గట్టి నిఘా ఉంచాలి

◆ తూడు తొలగింపు పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

◆ పంప్ హౌస్ వద్ద మొక్కలు నాటిన కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు, (దెందులూరు)మార్చి, 6 నవభూమి:** జిల్లాలో త్రాగునీరు, సాగునీటికి ఎటువంటి సమస్య లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఇరిగేషన్ శాఖాధికారులను ఆదేశించారు. గురువారం దెందులూరు మార్కెట్ కమిటీ చెక్ పోస్టు సమీపంలోని ఏలూరు నగరానికి సాగునీటి సరఫరా చేసే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును రెవిన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ, మత్స్యశాఖ, ఆర్ డబ్ల్యూఎస్, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి కలెక్టర్ కె. వెట్రిసెల్వి పరిశీలించారు. ఈ సందర్భంగా దెందులూరు కాలిబాట వంతెన వద్ద ఏలూరు కాల్వలో తూడు తొలగింపు పనులను కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయానికి అవసరమైన సాగునీరు అందించడంతోపాటు ఏలూరు నగర ప్రజలకు త్రాగునీరు సరఫరాచేసే విషయంలో ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఏలూరు కాలువ ద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను నీటితో నింపేందుకు అవసరమైన పర్యవేక్షణకూడా చేయాలన్నారు. వేసవిలో త్రాగునీటికి ఎటువంటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఇరిగేషన్ కెనాల్స్ నుండి అనధికార సాగునీటి వినియోగం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చేపల చెరువులకు అక్రమంగా నీటి మళ్లింపులేకుండా ఏలూరు కాలువ కు సంబంధించి జిల్లా పరిధిలోని 30 కిలోమీటర్ల మేర ఉంగుటూరు, భీమడోలు, దెందులూరు, తహశీల్దార్లు కాలువ గట్ల వెంబడి క్షేత్రస్థాయిలో పర్యటించి నిఘాఉంచాలన్నారు. రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయ, మత్స్యశాఖ అధికారులతో కూడిన బృందాలు గట్టినిఘా ఉంచాలన్నారు. అన్నిస్లూయిజ్ లపై కూడా నిఘా ఉంచాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలోని మంచినీటి నీరు చెరువులను కాల్వలను మూసివేసేలోగా పూర్తిస్థాయిలో నింపుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా సాగు, త్రాగునీటికి ఎటువంటి కొరతా లేకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతంలోని పొలాలకు సాగునీరు, గ్రామాలకు త్రాగునీటి కొరత లేకుండా చూడాలని, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న తూడు, గుర్రపుడెక్క వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు కాలువ ద్వారా సాగు, తాగునీరు అందించే అంశంపై వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి . నాగార్జునరావు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ వరకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని, తిరిగి మార్చి 25 నుంచి ఏప్రిల్ 25వ తేదీ వరకు నీటిని సరఫరా చేస్తామని చెప్పారు. ప్రస్తుతం ఏలూరు కాలువ మూడున్నర అడుగుల మేర ఉందని వివరించారు. జిల్లా కలెక్టర్ వారి సూచన మేరకు రైతాంగానికి, ఏలూరు నగరప్రజల అవసరమైన త్రాగునీటి అవసరాలకు నీరు విడుదల చేయడంలో పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వాటర్ పంప్ హౌస్ వద్ద జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మొక్కలు నాటారు. కలెక్టర్ వెంట ఏలూరు నగరపాలక సంస్థ కో-ఆప్షన్ మెంబర్ ఎస్.ఎం.ఆర్. పెదబాబు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్,నగరపాలక సంస్థ కమిషనీర్ భానుప్రతాప్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా మత్స్యశాఖ జెడి నాగలింగాచార్యులు, ఇంజనీర్లు పి . సుబ్రహ్మణేశ్వరరావు, ఎస్. సుబ్రహ్మణ్యేశ్వరరావు, తహసీల్దార్లు సుమతి, రమాదేవి,పూర్ణ,శ్రీనివాస్ కొవ్వలి గ్రామం మాజీ సర్పంచ్ దెందులూరు డిసి చైర్మన్, నీటిపారుదల సంఘాల చైర్మన్ వెలమటి రామచంద్రప్రసాద్, సాగునీటి సంఘాల అధ్యక్షులు నెరుసు వెంకటరమణ, మాజీ సర్పంచ్ లుకలాపు సత్యనారాయణ, సాగునీటి సంఘం సభ్యులు బూసి ఎఫ్రాయిమ్, స్థానిక

## బాలల లైంగిక వేధింపులపై శిక్షణా తరగతులు




**అనంతపురం మార్చి 06 నవభూమి** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం జిల్లా అధికారి డా:జి. నారాయణ స్వామి నిర్వహించిన బాలల లైంగిక వేధింపులపై శిక్షణా తరగతులు- అవగాహన కార్యక్రమం నిర్వహించారు.చిన్నపిల్లలను జాగ్రత్తగా చూడాలనీ, వారిపై లైంగిక వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయని చైల్డ్ ప్రొటెక్షన్ అత్యవసర సహాయ టోల్ ఫ్రీ నంబర్స్ ఉపయోగించు కోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు.తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండి, వారు ఏవైనా సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునేలా చూడాలని సూచించారు.అనంతపురం డిఈఐసి చైల్డ్ అండ్ క్లినికల్ సైకాలజిస్ట్ సిరిగిరి సుందర్ రావు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఆర్.బి.ఎస్.కే. సమన్వయకర్త డాక్టర్ జి నారాయణ స్వామి చిన్నపిల్లలపై జరుగుతున్న అత్యాచారాల గురించి మానసిక ఆరోగ్యం దర్వ్యసనాలపై వివరించారు. మానసికంగా ఇబ్బంది పడుతున్న పిల్లలను గుర్తించి వారికి సహాయం అందించాలని, ఫోక్సో చట్టం గురించి వివరించారు.చైల్డ్ లైన్ నంబర్లు 1098, 181, 100కి కాల్ చేసి పిల్లలకు సహాయం పొందవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ప్రతినిధులు,జువెనైల్ శాఖ సూపరింటెండెంట్, వికలాంగుల శాఖ, సెకండరీ మరియు ఒకేషనల్ విద్యా శాఖ, స్వచ్ఛంద సంస్థలు , డి ఈ ఐ సి మేనేజర్ రజిత,జిల్లా క్షేత్ర స్థాయి మానసిక వైద్యులు డా: విశ్వనాథ రెడ్డి ఆరోగ్య సిబ్బంది ఆర్ కె యస్ కె కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం వద్ద చలివేంద్రం ప్రారంభం




**అమలాపురం మార్చి 6. నవభూమి.** 65 అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ ఫౌండేషన్ ఆధ్వర్యములో కేర్ ఆసుపత్రి వారు వందరోజులు పాటు నర్వహించేందుకు గురువారం చలివేంద్రం ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తిర్చేందుకు ఈవిధంగా ప్రజలకు అనుకూలమైన ప్రాంతాల లో ప్రారంభిస్తున్నట్టు ఫౌండేషన్ అధ్యక్షులు కొలిశెట్టి తాతాజీ అన్నారు. ఈ చలి వేంద్రాన్ని కేర్ ఆసుపత్రి వైద్యులు కారెం రవితేజ కలెక్టర్ కార్యాలయ ఎ ఒ కాశి విశ్వేశ్వరరావు లు ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో లింగోలు పండు . కొప్పుల శ్రీను నాగ మానస . చేట్ల మంగతాయారు. హనుమాన్ బుజ్జి. చీకట్ల కిరణ్ . ఆకుల ఆర్ కె నాయుడు . తిక్కిరెడ్డి సురేష్. వానపల్లి కేశవ. వాకపల్లి వెంకటేశ్వరరావు. డి ఎస్ ఎన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## 6వ రోజు పెద్దింట్లమ్మ అమ్మవారికి నీరాజనా మంత్ర పుష్పాలచే విశేష పూజలు



**కైకలూరు,( దెందులూరు) మార్చి6 నవభూమి:** భక్తుల కొంగు బంగారం, కోరికలు తీర్చే కల్పవల్లిగా కొల్లేటికోటలో వేంచేసి ఉన్న శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర మహోత్సవాలు భక్తుల సందడితో అంబరాన్ని అంటాయి. గురువారం ఆరవ రోజు అమ్మవారిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి కూచిపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుండి శ్రీ అమ్మవారికి నూతన వస్త్రాలంకరణ మరియు మావరణ పూజ, షష్ఠావరణ కళా శార్చన, పుష్పాలంకరణ ధూప సేవ,బాల భోగం, నీరాజనం, మంత్రపుష్పము అనంతరం ఉచిత ప్రసాదం వితరణ మంత్ర పుష్పములు వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు అమ్మవారికి నిర్వహించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలను పెద్దింట్లలమ్మ ఆలయ కమిటీ ఆల ఈవో కూచిపూడి శ్రీనివాస్ అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.







# మాంటిస్సోరి విద్యాసంస్థల్లో కాలేజీకి రాలేని వారికి కూడా పరీక్షలు రాసే అవకాశం

◆ రత్న డిగ్రీ కాలేజీ పాలేటి ఇంగ్లీష్ మీడియం. మాధురి ఒకేషనల్ కాలేజీ. శ్రీ మాధురి జూనియర్ కాలేజీల ద్వారా శిక్షణ

**భీమడోలు (దెందులూరు) మార్చి 7** భీమడోలుతో పాటు ఉంగుటూరు దెందులూరు నియోజకవర్గలతో పాటు శివారు గ్రామాల్లో చదువుకునే విద్యార్థులకు ఉన్నత విద్యావంతులుగా ఉద్యోగస్తులుగా తయారు చేసేందుకు రత్న డిగ్రీ కాలేజీ .పాలేటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ .మాదిరి ఒకేషనల్ కాలేజీ. శ్రీ మాధురి జూనియర్ కాలేజీల ద్వారా ప్రత్యేక తరగతులు శిక్షణ ఉద్యోగాలు పొందే అవకాశాలు పొందేందుకు మా కాలేజీలో తక్కువ ఖర్చుతో నాణ్యత కలిగిన విద్యతోపాటు ఉద్యోగ కల్పనకు అవసరమైన సమాచారం సాహకారం అందిస్తూ పూర్తిస్థాయిలో శిక్షణ అందిస్తున్నామని మాంటిస్సోరి విద్యాసంస్థల చైర్మన్ కే ప్రేమ్ కుమార్ అన్నారు. కాలేజీకి వచ్చి చదువుకోలేనివారు ఇంటి దగ్గరే ఉండి లేదా ఉద్యోగం లేదా మీ పని చేస్తూ పరీక్ష సమయంలో పరీక్ష రాస్తూ ఉద్యోగాలు పనిచేయ విధంగా తమ విద్యాసంస్థల్లో అవకాశం ఉందని ఒకేషనల్ కోర్సులు సైతం అందిస్తున్నామని యువతకు విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించేందుకు క్రమశిక్షణతో కూడిన మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నాణ్యమైన విద్యను మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే శిక్షణ అందిస్తున్నామని మాంటిసోరి విద్యాసంస్థల చైర్మన్ కే ప్రేమ్ కుమార్ తెలిపారు.

## కాలానుగుణ వ్యాధులను నివారించాలి

### డిఎంహెచ్వో ఈ బి దేవి




**అనంతపురం మార్చి 06 నవభూమి** జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వి ఐఏఎస్ ఆదేశాలు మేరకు కలెక్టరేట్ లోని రెవిన్యూ భవన్ సమావేశ భవనం లో జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ లో పనిచేయుచున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈసందర్భంగా డి యం ఎచ్ ఓ డా ఈ బి దేవి మాట్లాడుతు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిరంతరం నిర్వహించే వైద్య సేవలతో పాటు కాలానుగుణంగా వచ్చు వ్యాధులను ను నివారించుటతో పాటు వైద్యము అందించుటకు ప్రణాళికను సిద్ధంచేసుకోవాలని ముఖ్యంగా కీటక జనిత వ్యాధులు మలేరియా , డెంగూ , చికెన్ గున్యా అలాగే నీరు కలుషితం వల్ల వచ్చు డయేరియా , కలరా ,జాండీస్ , అంటువ్యాధులు టి బి , లెప్రసీ , మొదలగున్నవి అలాగే వేసవి కాలంలో వచ్చు వడదెబ్బ , మొదలగు వ్యాధుల పట్ల ఎప్పటి కప్పుడు నివారణ చర్యలతో పాటు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు .అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు హెల్త్ అండ్ వెల్ సెంటర్స్ లో అందించే వైద్య సేవలు యొక్క వివరాలు ప్రతి రోజు జిల్లాకేంద్రా కార్యాలయానికి ఆన్ లైన్ లో పంపాలని కోరారు , అలాగే గ్రామాల పరిధిలో వాటర్ టెస్టింగ్స్ కూడా నిర్వహించాలని వాటర్ టెస్టింగ్ లో కలుషిత మైనట్టు తేలితే వెంటనే పంచాయితి వారితో సంప్రదించి కలుషిత నీటిని అరికట్టి వ్యాధులు ప్రబలుకుండ నివారించాలని ,అంతిమంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అన్నిరకాల మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు ,ఈ కారక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఓబులు , ప్రోగ్రాం అధికారి దారవిశంకర్ ,డెమో త్యాగరాజ్ ,డిప్యూటీ ఎచ్ ఈ ఓ గంగాధర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## నామకరణ వేడుకలో పాల్గొన్న మంత్రాలయం యువనాయకులు

### కార్యకర్తలకు అండగా ఉంటా

### మంత్రాలయం వైసిపి యువనాయకులు వై.ప్రదీప్ రెడ్డి



**కౌతాళం, మార్చి06(నవభూమి):** కౌతాళం మండల వైసీపీ నాయకుడు నరసింహులు మనవవడి నామకరణ కార్యక్రమంలో గురువారం మంత్రాలయం వైసిపి యువనాయకులు వై.ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు కౌతాళం మండల అధ్యక్షులు దేశాయి ప్రహ్లాద చారి పాల్గొని ఈశ్వర్ నాయక్ అని పేరు పెట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రాలయం వైసిపి యువనాయకులు వై.ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ నామకరణ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన ఆదుకుంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ వెంకట్రామిరెడ్డి, ఎంపీపీ అమ్రేష్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, సర్పంచ్ పాల్ దినకర్, మాజీ సర్పంచ్ అవతారం, కుంటనహాళ్ సర్పంచ్ శ్రీరామ్, వార్డ్ మెంబర్ రామకృష్ణ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపేట గవర్నమెంట్ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ జాడే కరువాయే

**కొత్తపేట మార్చి 6( నవభూమి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట సి.హెచ్.సి నందు నార్మల్ డెలివరీ ఉసే లేదాయే ఒకప్పుడు కొత్తపేట డెలివరీ కేసులలో ప్రైవేటు వాటికంటే ముందుండేది అటువంటిది ఇప్పుడు 100 లో 95 శాతం సిజేరియన్ లే జరుగుతున్నాయి. దీనివలన పేషెంట్లలో మునుముందు వేరే ఇతర గర్భ సమస్యలు తలెత్తే అవకాశాలు లేకపోలేదనేది వైద్య నిపుణుల అభిప్రాయం. బహుశా జిల్లా స్థాయి అధికారులు సరిగా పట్టించుకోక పోవడం వలన ఇలా జరుగుతుండ్టిమోననేది ప్రజల మనసులో భావన ఏదేమైనా దీనికి ముగింపు పలికి నార్మల్ డెలివరీల శాతం పెంచితే ఆరోగ్యరీత్యా సమస్యలుండవనేది ప్రజల వాంఛ ఎన్నాళ్ళకు ఈ వాంఛ నెరవేరుతుందో వేచి చూడాల్సిందే మరి? అయినా నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాల్సిన గవర్నమెంట్ ఆసుపత్రిలో ఈ విధంగా 95 శాతం సిజేరియన్లు జరగడం బహు భాదాకరం. ఇది కాక గర్భిణీలకు ప్రైవేటు ల్యాబ్ లకు టెస్టులను వ్రాయడం, ప్రైవేటు ఆస్పత్రిలో మందులు కొనుగోలుకు ప్రోత్సహించడం కడు శోచనీయం.




# రోజుకు రెండు పూటలా బ్రష్ చేసుకోవాలి

◆ చిగుళ్ళు బలంగా ఉంచుకోవాలి

◆ దెందులూరు సిహెచ్ డెంటిస్ట్ డాక్టర్ అరవింద



**దెందులూరు . మార్చి 7 నవభూమి:** ప్రతి ఒక్కరికి చిగుళ్ళు బలంగా ఉంటేనే పల్లవ్యాధులు సంభవించవని రోజుకు రెండుసార్లు బ్రష్ చేసుకోవాలని నిత్యం చక్కటి ఆహార అలవాట్లు కలిగి ఉండాలని మంచి ఆరోగ్యంగా ఉంటే మన దంతాలు ఆరోగ్యంగా ఉంటాయని దెందులూరు సి హెచ్ సి డెంటల్ వైద్యురాలు డాక్టర్ అరవింద అన్నారు .గురువారం దెందులూరు సిహెచ్ లో జాతీయ డెంటిస్ట్ దినోత్సవం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ అరవింద మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు రెండుసార్లు ఉదయం సాయంత్రం సాఫ్ట్ బ్రష్ తో పళ్ళు తోముకోవాలి అన్నారు పచ్చి కూరగాయలు గుడ్లు, తృణధాన్యాలు మాంసకృతులు తీసుకోవాలన్నారు. పెద్దలు పిల్లలకు చిన్ననాటి నుంచి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ దంత వైద్యం వ్యాధులు లక్షణాలపై అవగాహన కల్పించాలన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లు కారణంగా ప్రతి ఒక్కరికి 40 సంవత్సరాలకే పళ్ళు కదలటం ఆందోళనకర విషయం అన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి సమీప దంత వైద్యులకు విధిగా చూపించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు సేవలు చేస్తున్నామని దెందులూరు సిహెచ్సిలో ప్రతి సోమవారం బుధవారం శుక్రవారం దంత వైద్య పరీక్షలు సేవలు అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సిహెచ్సి పరిధిలో నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అరవింద కోరారు

### ఆర్డిటిసంస్థ ఆధ్వర్యంలో పేదవిద్యార్థులకు

# విదేశీ భాషలపై శిక్షణ

◆ లక్షల్లో వేతనాలు అందుకుంటున్న యువతీ యువకులు


◆ స్పానిష్, ఫ్రెంచ్, జర్మన్ భాషలపై 12 ఏళ్ల నుంచి శిక్షణ

◆ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న విదేశీ టీచర్లు

◆ ఏడాది పాటు శిక్షణ ఇస్తున్న వైనం











**అనంతపురం మార్చి 06 నవభూమి** పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో ఆర్ డి టి సంస్థ ఉచితంగా విద్యను అందించడంతోపాటు ఆ విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో విద్యార్థులకు వివిధ రంగాలపై శిక్షణలు ఇస్తూ శిక్షణ తర్వాత ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఆర్డిటి సంస్థ కల్పిస్తోంది. కరువుకు మారుపేరైన అనంతపురం ఉమ్మడి జిల్లాతో పాటు కర్నూలు ఉమ్మడి జిల్లాల విద్యార్థులకు ఏడాది పాటు విదేశీ భాషలు పై ఉచితంగా ఆర్డిటి సంస్థ శిక్షణ ఇస్తోంది. స్పానిష్, ఫ్రెంచ్, జర్మన్ భాషలపై స్పెయిన్ దేశానికి చెందిన టీచర్లు, ఇతర విదేశీ టీచర్లు అనంతపురం జిల్లాకు వచ్చి ఆర్డిటి సంస్థ లో వాలంటరీగా విద్యార్థులకు ఆ భాషలపై శిక్షణ ఇస్తున్నారు. 2012 నుంచి స్పానిష్, ఫ్రెంచ్, జర్మన్ భాషలపై యువతీ యువకులకు శిక్షణ ఇవ్వడం వల్ల శిక్షణ అనంతరంవారు భారతదేశంలోని చెన్నై, పాండిచ్చేరి, పూణే, బెంగళూరు, ఢిల్లీ ,కలకత్తా, ముంబై, హైదరాబాద్ లాంటి నగరాల్లో ఐటీ కంపెనీల్లో పనిచేస్తూ నెలకు లక్ష నుండి ఆపైన వేతనాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. విదేశీ భాషలు నేర్చుకునే విద్యార్థుల కోసం ఆర్డిటి సంస్థ ప్రతి ఏడాది పేపర్ ద్వారా ప్రకటన ఇస్తుంది. అనంతపురం కర్నూలు జిల్లాలకు చెందిన డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఆర్డిటి సంస్థ ఒక ఎగ్జామ్ ను కండక్ట్ చేస్తుంది. ఆ ఎగ్జామ్లో క్వాలిఫై అయిన విద్యార్థులకు విదేశీ భాషలైన స్పానిష్, ఫ్రెంచ్, జర్మన్ లాంగ్వేజ్ లు నేర్చుకోవడానికి అర్హులు అవుతారు. శిక్షణలో విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వడంతోపాటు ఉచితంగా భోజనం వసతి కల్పిస్తున్నారు. 2024 సంవత్సరంలో 55 మంది విద్యార్థినీ లు, 60 మంది విద్యార్థులకు విదేశీ భాషలపై శిక్షణ ఇచ్చినట్లు తెలుస్తోంది. గత 12 సంవత్సరాల నుంచి విదేశీ భాషలు నేర్చుకున్న విద్యార్థులు 80% మంది ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు అవకాశాలు పొంది ఆ విద్యార్థులు జీవితంలో స్థిరపడి ఉన్నత స్థానాలకు వెళ్లినట్లు సమాచారం అందుతోంది. అనంతపురం జిల్లాలో మడకశిర, రాయదుర్గం, కళ్యాణ దుర్గం, హిందూపురం, పెనుకొండ, కదిరి, గుంతకల్లు, ఉరవకొండ తదితర ప్రాంతాలకు చెందిన యువతి ,యువకులు విదేశీ భాషలు నేర్చుకొని పలు కంపెనీల్లో పనిచేస్తున్నట్లు తెలిసింది. ప్రతి విద్యార్థికి ఇంగ్లీషులో పట్టు ఉండడంతో విదేశీ టీచర్లు బోధించే భాషలపై విద్యార్థులు పట్టు సాధించి ఆ భాషల్లో వారి టీచర్లతో అనర్గళంగా మాట్లాడుతూ అందరినీ ఆకట్టుకుంటున్నారు. ట్రైనింగ్ పొందిన విద్యార్థులు దేశంలోని వివిధ నగరాల్లో టీ సి ఎస్, అమెజాన్, హెచ్ సి ఎల్, హెచ్ పి కంపెనీలో ఉద్యోగ అవకాశాలు పొందారు. శిక్షణలో 20 విద్యార్థులకు ఒక టీచర్ బోధిస్తున్నారు. బీకాం, బీటెక్, ఎంటెక్, ఎంసీఏ చదివిన విద్యార్థులకు కూడా విదేశీ భాషలపై శిక్షణలు ఇస్తూ వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఆర్డిటి సంస్థ ప్రముఖ పాత్ర పోసిస్తోంది. ఆర్డిటి సంస్థ డైరెక్టర్లు మంచో ఫెర్రర్, విశాలా ఫెర్రర్ లు విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఎంతో కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. అనంతపురం జిల్లా కరువు జిల్లా కావడంతో ఇక్కడ తల్లిదండ్రుల కు ఆర్థిక స్తోమత లేని సమయంలో వారి ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఆర్ డి టి సంస్థ ముందుకొచ్చి వారి పిల్లలను ఉచితంగా చదివిస్తూ ఉన్నత విద్య కోసం సహాయ సహకారాలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న సంస్థ ఆర్డిటి అని పలువురు చర్చించుకుంటున్నారు.



## వ్యవసాయ అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలి

**నెల్లూరు,మార్చి 6,(నవభూమి):** ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు వ్యవసాయ అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్-2025 అమలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో అమలు చేయాల్సిన కార్యక్రమాలను ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మాలకొండయ్య,జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ,డిఆర్ డి ఏ అధికారులు కీలక భూమిక పోషించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు అవగాహన కల్పించి వారి ద్వారా భూమి సారవంతానికి అవసరమయ్యే నవధాన్య విత్తనాలను ఉత్పత్తి చేసి రైతులకు సరఫరా చేసేలా తోడ్పాటు అందించాలని రైతు సాధికార సంస్థ సభ్యులు,మండల వ్యవసాయ అధికారులు, ఏపీఎంలకు సూచించారు. ఎంత మేర విత్తనాల అవసరమో ముందుగా నిర్ధారించుకుని ఆ మేరకు మాత్రమే ఉత్పత్తిని చేయాలని సూచించారు. నవధాన్య విత్తనాల ద్వారా కలిగే భూమి సారవంతం,అధిక దిగుబడి,ఆరోగ్యకర పంటల ఉత్పత్తి మొదలైన ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలని సూచించారు. అలాగే పెరటి తోటల పెంపకంపై ఆసక్తిగల మహిళలను గుర్తించి వారికి అవసరమైన విత్తనాలు,సాంకేతిక సహకారాన్ని అందించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయానికి అవసరమయ్యే మట్టి పనులను ఉపాధి హామీ ద్వారా చేపట్టేందుకు వ్యవసాయ అధికారులు,ఏపీఎంలు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన పనులను గుర్తించి నివేదిక పంపితే వెంటనే మంజూరు ఉత్తర్వులు ఇస్తామని చెప్పారు. ఉద్యానవన పంటల పెంపకానికి సబ్సిడీతో మొక్కలు ఇస్తున్నామని, ఆసక్తిగల రైతులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. మండల,స్థాయిలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ అమలుపై అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలకురైతులకు వివరించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మాలకొండయ్య,జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి,ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు,డిఆర్డిఏ, వ్యవసాయశాఖ అధికారులు,సిబ్బంది, పాల్గొన్నారు.





## ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల ప్రవేశం కు దరఖాస్తులు ఆహ్వానం



**ఎమ్మిగనూరు,మార్చు 06 (నవభూమి):** ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థచే నిర్వహించబడుతున్న గురుకుల పాఠశాలలో ,జూనియర్ కళాశాలలో, మరియు డిగ్రీ కళాశాలలో, 2025-2026 విద్యా సంవత్సరముకు గాను ప్రవేశానికి దరఖాస్తులు కోరుతూ 01-03-2025 నుండి మార్చి 31,2025 వరకు దరఖాస్తులకు స్వీకరిస్తారు. దరఖాస్తులు సమర్పించుటకై %website http://aprs.apcfss.in ద్వారా 5వ తరగతి మరియు 6,7,8 తరగతులలో మిగిలిపోయిన ఖాళీలకు గాను మరియు ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలో (ఏపీ ఆర్ ఎస్) (ఏ పి ఆర్ జె సి) ప్రవేశం కు దరఖాస్తు చేసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ గురుకుల పాఠశాల (బాలికలు) బనవాసి ప్రిన్సిపల్ శ్రీమతి పి. సామ్రాజ్యం కోరడం జరిగింది. గురువారం ఆమె మాట్లాడుతూ... ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి వి.యన్. మస్తానయ్య ఆదేశాల మేరకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 25న ఉంటుందని బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## రూ.30 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు

### నిర్మాణ పనులను ప్రారంభించిన ప్రదీప్ రెడ్డి

### ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన అగసాలదీన్ని గ్రామస్తులు

### గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం : ప్రదీప్ రెడ్డి





**కౌతాళం, మార్చి06(నవభూమి):** కౌతాళం మండలంలోని అగసలదీన్ని గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో రూ.30 లక్షలతో సిసి రోడ్డు పనులను చేపట్టారు. వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో ఎంపీపీ గ్రాంట్ ద్వారా 30 లక్ష రూపాయలతో నిధులతో సిసి రోడ్డుకు ప్రారంభ పూజ చేసినట్లు ప్రదీప్ రెడ్డి తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకుడు శ్రీకాంత్ గౌడ్ ప్రదీప్ రెడ్డికి శాలువాలు, పూలమాలతో సన్మానించారు. అలాగే కాలనీ వాసులు సన్మానించి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి , ప్రదీప్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మంత్రాలయం నియోజవర్గలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. అనంతరం స్థానిక వివాహ వేడుకల్లో పాల్గొని ఆయన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేశాయి ప్రహ్లాద చారి , ఎంపీపీ అమ్రేష్ , వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి , కోఆప్షన్ నెంబర్ మాబు సబ్, కౌతలం సర్పంచ్ పాల్ దినకర్ , అవిసలు దీన్ని వైఎస్ఆర్సిపి నాయకుడు దొడ్డ బసవన్న గౌడ్ , శ్రీకాంత్ గౌడ్ , మల్లికార్జున గౌడ్ , వెంకన్న గౌడ్ , సర్పంచ్ పామన్న , హౌసింగ్ ఏఈ నూర్ బాషా పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండి ఆత్మరక్షణ పెంపొందించుకోవాలి

### కొత్తపేట ఎస్ ఐ జి.సురేందర్

**కొత్తపేట మార్చి 6 నవభూమి:** విద్యార్థి దశ నుండి ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని కొత్తపేట ఎస్సై జి సురేందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఎస్సై జి సురేందర్ పిలుపుమేరకు మహిళలకు ఆత్మరక్షణ కై అవగాహన కార్యక్రమం స్థానిక భాష్యం స్కూల్ నందు జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎస్సై జి సురేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై సురేందర్ మాట్లాడుతూ. విద్యార్థి, విద్యార్థునులు చిన్నతనం నుండి విద్య తో పాటు ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిలో శిక్షణ తీసుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని ఎస్సై సురేందర్ సూచించారు. విద్యార్థునులకు సమాజంలో తీసుకోవలసిన జాగ్రత్తలను మెలకువలను తెలియజేశారు. ఈ సందర్భంగా భాష్యం స్కూల్ లో మార్షల్ హార్స్ లో శిక్షణ పొందుతున్న విద్యార్డినులను వారి ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ అధికారి జె.వి. శ్రీనివాస్,స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.లోకేశ్వరరావు,చాంప్స్ ప్రిన్సిపాల్ ఎన్.రామ జ్యోతి,కోచ్ జి.సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీలో తొలిసారి వాణి వినిపించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

◆ డంపింగ్ యార్డ్ కోసం స్థలం కేటాయించాలని విజ్ఞప్తి ◆ నగర వాసులకు సమస్య నుంచి విముక్తి కల్పించాలన్న ఎమ్మెల్యే



**అనంతపురం మార్చి 06 నవభూమి** అసెంబ్లీలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తొలిసారి ప్రజా వాణిని వినిపించారు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో నగరానికి పెద్ద సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ గురించి ప్రస్తావించారు. ఈ సమావేశాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తొలిసారే ప్రజల ఇబ్బందులను సభ దృష్టికి తీసుకెళ్లారు. నగరంలో 4లక్షల 90వేల జనాభా ఉందని.. ప్రతి ఏటా 2.5శాతం జనాభా పెరుగుతోందన్నారు. 50డివిజన్లు, 4పంచాయతీలు ఉన్నాయన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ 20ఏళ్ల క్రితం నగర శివారులో ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం నగరం విస్తరించడం వలన డింపింగ్ పూర్తిగా కాలనీల్లో కలిసిపోయిందన్నారు. దీని వలన చుట్టు ప్రక్కల కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉండటం వలన ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి కూడా తీసుకెళ్లామని.. వచ్చే అక్టోబర్ 2 నాటికి డింపింగ్ యార్డును క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఈ డంపింగ్ యార్డును నగరానికి దూరంగా తరలించేందుకు నగరానికి సమీపంలో స్థలం కేటాయించాలన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి దీనిపై స్పందించి.. 50ఎకరాలు స్థలం కేటాయించి డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## పార్కులలో వసతులు కల్పించి.. ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలి





**నెల్లూరు,మర్చి 6,(నవభూమి)::**నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని పార్కులలో బల్లలు,ఆట వస్తువులు,జిమ్ పరికరాలు, పచ్చదనం తదితర మౌలిక వసతులను కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు.పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ గురువారం 37వ డివిజన్ న్యూ మిలిటరీ కాలనీ,ఓల్డ్ మిలిటరీ కాలనీ,రామ్ నగర్ సిఎస్ఎస్ రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించారు.ముందుగా పసల పెంచలయ్య మున్సిపల్ పార్కు,సోంపల్లి మహేష్ మున్సిపల్ పార్కులను సందర్శించారు.పార్కులలో ఆట వస్తువులు,జిమ్ పరికరాలు ఏవైతే పాడైన వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయవలసినదిగా ఇంజనీరింగ్,హార్టికల్చర్ అధికారులకు సూచించారు.అలాగే నగరవ్యాప్తంగా అన్ని డివిజన్లలో ఉన్న పార్కుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని కమిషనర్ తెలియజేశారు.పార్కులలో లైటింగ్,సాయంత్రం పార్కు క్లోజ్ చేసిన తర్వాత వేళలలో పోలీసుల వారికి తెలియజేసి పెట్రోలింగ్ ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు.డస్ట్ బిన్ లు ఎక్కడైతే పాడై ఉన్నాయో వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని,చిన్న రిపేర్లు అయితే వెంటనే చేయించమని చెప్పి ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించారు.మురుగు కాలువలలో సిల్ట్ తీసిన వెంటనే రోడ్లపై ఉంచకుండా మురుగు తొలగించేలా చర్యలు చేపట్టాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు.రోడ్డుపై ఉన్న సి అండ్ డి వేస్ట్ వెంటనే తొలగించవలసిందిగా టౌన్ ప్లానింగ్ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.భవన నిర్మాణములో భాగంగా కాలువలలో కన్స్ట్రక్షన్ మెటీరియల్ వేసి నీటిపారుదలకు అంతరాయం కలిగించే భవన యజమానులకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. డ్రైను కాలువల్లో మురుగునీరు పారుదలకు ఇబ్బందిగా ఉన్న దగ్గర ఐరన్ మెష్ ఏర్పాటు చేయవలసిందిగా ఇంజనీరింగ్ వారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ భానుశ్రీ,ఇంజనీరింగ్ విభాగం ఎస్. ఈ రామ్ మోహన్ రావు,డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అడిషనల్ డైరెక్టర్ హార్టికల్చర్ ప్రదీప్ కుమార్,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు,రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్ల, అధికారులు,సచివాలయ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాద గుంతను పరిశీలించిన మైనింగ్ అధికారులు

**అద్దంకి, మార్చి 6 (నవభూమి)** అద్దంకి మండలంలోని కొటికలపూడి గ్రామంలో ఇద్దరు చిన్నారులు పశువులు మేపటానికి వెళ్లి గుంతలో పడి చనిపోయిన నేపథ్యంలో నియోజకవర్గ జై భీమ్ రావ్ భారత్ పార్టీ సమన్వయకర్త హేబేలు కలెక్టర్ వెంకట మురళికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా మైనింగ్ ఆర్ ఐ రాజేంద్రప్రసాద్ స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. చిన్నారుల ప్రమాదానికి అక్రమ మైనింగ్ కారణమని జై భీమ్ రావ్ భారత్ పార్టీ సమన్వయకర్త హేబేలు అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. పూర్తి నివేదికను కలెక్టర్ కు అందజేస్తానని మైనింగ్ ఆర్ ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని
# ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

◆ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, మార్చి 06 :** నవభూమి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని కలెక్టరేట్ దగ్గర ఉన్న బాలసదన్ నుంచి ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన నగరంలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్, మెప్మా, డిఆర్డీఏ, సెర్ప్, పోలీస్, సమగ్ర శిక్ష, తదితర శాఖల పరిధిలో మహిళలకు అందిస్తున్న లక్ పతి దీదీ, లైవ్లీ హుడ్ యూనిట్లు, బ్యాంక్ లింకేజీ, ఉన్నతి, పీఎంఈజిపి, పీఎం విశ్వకర్మ కింద యూనిట్లు, రుణాల మంజూరు, గ్రౌండింగ్ చేయడం, మెప్మా, ప్రేరణ సఖీ, శక్తి యాప్, అనంత ఆత్మరక్షణ, 112 కాల్ సెంటర్, తదితర అన్ని రకాల స్టాల్స్ ఏర్పాటు చేపట్టాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లాలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటుండగా, సీఎం కార్యక్రమాన్ని లైవ్ స్ట్రీమింగ్ పెట్టాలని, ఇందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మహిళల సమీకరణ చేయాలని, వారికి బ్రేక్ ఫాస్ట్, లంచ్ ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆయా శాఖల అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి, ఎల్డిఎం నర్సింహారావు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పాఠశాల నుండి బయటకు వెళుతున్న పట్టించుకోని
# పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కొండిశెట్టి

◆ వాళ్లు బయటికి పోతే నేనేం చేయాలి అంటూ నిర్లక్ష్య సమాధానం

◆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంటనే విధులు నుంచి తొలగించాలని డిమాండ్



**కాశినాయన మార్చి 0 6 (నవభూమి)** కడప జిల్లా కాశినాయన మండలం నరసాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి కొంతమంది విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చి ఉదయం హాజరు పలికి మధ్యాహ్నం పాఠశాల నుంచి బయటికి వెళుతున్నప్పటికీ విషయం తెలిసినా పట్టించుకోని హెడ్ మాస్టర్ కొండిశెట్టి...ఈరోజు ఉదయం 11 గంటలకు పాఠశాల నుంచి బయటకు వచ్చి తిరుగుతున్నటువంటి ఇద్దరు 8వ తరగతి విద్యార్థులు గురుబ్రహ్మయ్య,కాశి, వీరిని ఏబీవీపీ విద్యార్థుల విభాగం నాయకులు అభిలాష్ గుర్తించారు.విద్యార్థులను తీసుకొని హెడ్ మాస్టర్ దగ్గరికి తీసుకెళ్లి విద్యార్థులు బయటికి వెళుతుంటే మీరు పట్టించుకోరా సార్ అని ఏబీవీపీ నాయకులు అడగగా విద్యార్థులు బయటికి వెళితే నేనేం చేయాలి...నేను ఆఫీస్ రూమ్ లో ఉంటాను...నా పని అదే...విద్యార్థులు బయటికి వెళ్తే నాకు సంబంధం లేదు... అని హెడ్మాస్టర్ కొండిశెట్టి అన్నారు...దీని మీద జిల్లా విద్యాశాఖ అధికారి గారికి మేము కంప్లైంట్ ఇస్తాం సార్ అని ఏబీవీపీ నాయకులు అభిలాష్ చెబితే...మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి...నాకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయి...మీరు నన్ను ఏమీ చేయలేరు అంటూ హెడ్ మాస్టర్ కొండిశెట్టి నిర్లక్ష్య సమాధానం ఇవ్వడం చాలా దారుణం అని అభిలాష్ అన్నారు.ఈ సందర్భంగా అభిలాష్ మాట్లాడుతూ విద్యార్థులను ఉదయం బడికి పంపిన తర్వాత సాయంత్రం ఇంటికి జాగ్రత్తగా వస్తారు పాఠశాలలో ఉంటే క్రమశిక్షణతో బయటికి రాకుండా టీచర్లు చూసుకుంటారు అని తల్లిదండ్రులు ఎంతో ఆశతో ఎదురు చూస్తూ ఉంటారు అలాంటిది విద్యార్థులు పాఠశాలకు వచ్చి ఉదయం హాజరు పలికి మధ్యాహ్నం నుంచి బయటికి వెళ్లి పోతుంటే దగ్గర ఉండి దండించి విద్యార్థులను మంచి బాటలో నడిపించాల్సి నటువంటి పాఠశాల పెద్ద హెడ్ మాస్టర్ కొండిశెట్టి గారు విద్యార్థులు బయటికి వెళ్తే నాకు సంబంధం లేదు అంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం చాలా దారుణమైన విషయమని అభిలాష్ అన్నారు.రేపటి నుంచి తల్లిదండ్రులు ఎవరిని నమ్మి విద్యార్థులను పాఠశాలకు పంపించాలి అని ప్రశ్నించారు.విద్యార్థులతో మాకు సంబంధం లేదంటూ చెబుతున్నటువంటి హెడ్ మాస్టర్ ని కూర్చోబెట్టి జీతాలు ఇస్తున్నారా అని జిల్లా అధికారులను ప్రశ్నించారు. దీనిపై జిల్లా అధికారులు వెంటనే చొరవ తీసుకొని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని హెడ్ మాస్టర్ కొండిశెట్టి గారిని విధుల నుంచి తొలగించి...విద్యార్థుల కోసం పనిచేసే కొత్త హెడ్ మాస్టర్ ని నియమించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఏబీవీపీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జగన్ రెడ్డి పులివెందుల
# పులి కాదు పులివెందుల పిల్లి..

◆ మాజీ ముఖ్యమంత్రి జగన్‌కి మతిభ్రమించి మాట్లాడుతున్నరు



**గుడివాడ పట్టణం 06 నవభూమి:-** గుడివాడ జనసేన నేత సందు పవన్ వారి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ..ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని రావణకాష్టగా మార్చి అడ్డగోలు దోపిడీలకు పాల్పడి నేడు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా 11 సీట్లకు పరిమితం చేస్తూ జనం ఇచ్చిన తీర్పుకు వైసిపి అధినేత జగన్ కి మతిభ్రమించిందని అందుకనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిపై పిచ్చివాగుడు వాగుతున్నాడని వారన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా అసెంబ్లీకి కూడా రాకుండా రాజ్యాంగ విరుద్ధంగా ప్రతిపక్ష హోదా కావాలనుకోవడం పిచ్చితనం అవుతుందని వారన్నారు. జగన్ రెడ్డి వార్డు మెంబర్ కి ఎక్కువ కార్పొరేటర్ తక్కువ అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నీ ఐదు సంవత్సరాల్లో పాలనలో ఆత్మహత్యలు చేసుకున్న కవుల రైతు కుటుంబాలకు సొంత కష్టార్జితంతో లక్ష రూపాయలు.ఇచ్చినటువంటి వ్యక్తి పవన్ కళ్యాణ్ గారు అది తెలుసు కాబట్టి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం జనసేన పోటీ చేసిన 21 స్థానాలకి 21 స్థానాల్లోనూ గెలిపించి నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించారు.. వై నాట్ 175 అని విర్రవీగిన నీకు 11 స్థానాలకే పరిమితం చేయటం జగన్ పాలనకు నిదర్శనం అని అన్నారు.. పిచ్చ మొక్క నాటితే మంచి కాయలు ఎలా వస్తాయని ఆనాడు పవన్ కళ్యాణ్ గారు చెప్పారు.. గత ఐదేళ్లలో అదే జగన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం అందరూ చూశారు.. ఇకనైనా జగన్ ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని మరొకమారు పవన్ కళ్యాణ్ గారి పై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యకర్తలు.. కొదమల గంగాధర్, పేర్ని జగన్, వీర మహిళా నాయకురాలు 30 ఇంచార్జ్ సీతాల సుభాషిని, గుడివాడ పట్టణ నాయకులు.. సయ్యద్ నజీర్, బురిడీ శాంతి నాయుడు,7 వంగలపూడి రాము, రామిశెట్టి మురళి, షేక్ రబ్బాని, కీర్తి దొరబాబు, చింత సతీష్, భాగ్య సుమంత్, మగశాల రాజా, సాయిన శ్రీనివాసరావు, సూరిశెట్టి రాజబాబు, సీతాల రామకృష్ణ, శివయ్య, పెద్దకాపు, రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు.. వద్దే గిరి, తదితరులు పాల్గొన్నారు.

## మోద కొండమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి 10 వేల రూపాయలను విరాళంగా అందజేసిన భక్తులు



**మాడుగుల మార్చి 6 నవభూమి** మాడుగుల:మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి 10 వేల రూపాయలను విరాళంగా భక్తులు అందజేశారు.గ్రామానికి చెందిన దొడ్డి దేముడు ఈశ్వరమ్మ దంపతుల కుమారులు సన్యాసి రావు (వి ఆర్ పి) , వరాహమూర్తి (ఆర్మీ) కలిసి అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు 10 వేల రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవ రావు కి అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ గెంజి రాజేష్ కుమార్ (ఉప సర్పంచ్) ముమ్మిన రమణ బాబు (ఎంపీటీసీ) అప్పాన నాయుడు మజ్జి మహేష్ పడాల అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ మల్ల యుద్ధ యోధులు శ్రీవల్లి శివకుమార్ సన్మాన సభ



**బాపట్ల, మార్చి 6 (నవభూమి)** ఇనుప కండరాలు ఉక్కు నరాలు వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం “అన్న స్వామి వివేకానంద ప్రకటన ప్రేరణతో యువకులకు కర్ర సాము ,కత్తి సాము ,మల్ల యుద్ధము వంటి ప్రాచీన భారత యుద్ధ విద్యలు ఉచితముగా నేర్పిన శ్రీవల్లి శివకుమార్ నిజమైన దేశభక్తులని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ కొనియాడారు. బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన శివకుమార్ సన్మాన సభకు నరసింహ వర్మ అధ్యక్షత వహించారు .ముఖ్య అతిథిగా విచ్చేసిన దగ్గుమల్లి శామ్యూల్ మాట్లాడుతూ ప్రముఖ నటులైన ఎన్టీ రామారావు శివాజీ గణేషన్ ఎంజీఆర్ కన్నడ రాజ్ కుమార్ వంటి వారికి కత్తి సాము నేర్పిన ఘన చరిత్ర శివకుమార్ ధని ప్రశంసించారు. ప్రముఖ రంగస్థల, టీవీ నటులు మున్నం మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ నిష్ఫలాపేక్షతో ఎందరో యువకులకు మార్షల్ ఆర్ట్స్ నేర్పిన త్యాగధనులు శివకుమార్ ని వివరించారు . ప్రముఖ సాహితీవేత్త కాళిదాసు మాట్లాడుతూ నాటి కర్ణాటక ముఖ్యమంత్రి నిజ లింగప్ప గారి చేత మహాబలుడు అనే బిరుదు తో పాటు సూపర్ మాన్, ఆంధ్ర టైగర్, వీరాధివీర వంటి బిరుదులతో శివకుమార్ అభిమానుల చేత కీర్తించబడ్డారని తెలియజేశారు . సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ బ్రిటీష్ వారి హయాంలో మీటర్ గేజ్ రైలుతో పోటీపడి పరిగెత్తి రైలు కన్నా ఐదు నిమిషాలు ముందుగా గమ్యస్థానాన్ని చేరుకున్న ఘనత శివకుమార్ద ని తెలియజేశారు. ఈ సభలో ఏం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు శివకుమార్ ని దుశ్శాలువలతో పూలమాలలతో సన్మానించారు.

## టిడిపి పార్టీ సభ్యత్వం కార్డులు పంపిణీ

**యద్దనపూడి, మార్చి 6 (నవభూమి)** ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు యద్దనపూడి మండలంలోని అన్ని గ్రామాలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, రావిపాటి సీతయ్య , గుదే తారకరామారావు, కొరిటేల వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని పార్కులను ఆధునీకరించి..పూర్వవైభవం తీసుకొనివస్తాం

◆ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు, మార్చి 6,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని అన్ని పార్కులను ఆధునీకరించి పూర్వ వైభవం తీసుకొస్తున్నామని రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు.గురువారం నెల్లూరు నగరంలోని ఐదవ డివిజన్ సత్యనారాయణపురంలోని ఎస్వీఆర్ పార్కు, 14వ డివిజన్ ఏసీ నగర్ లోని మాగుంట సుబ్బారామిరెడ్డి పార్కులో ఏర్పాటుచేసిన జిమ్ ఎక్విప్మెంట్, క్రీడా సామాగ్రి, అభివృద్ధి పనులను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014-19 మధ్యలో తమ ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని పార్కులను అద్భుతంగా తీర్చిదిద్దామని, అనంతరం వచ్చిన ప్రభుత్వం పార్కులను పట్టించుకోకపోవడంతో క్రీడా సామాగ్రి,పరికరాలు పనికి రాకుండా మూలకు చేరాయని చెప్పారు. మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని పార్కులను అప్గ్రేడ్ చేసి అత్యాధునిక వసతులతో చిన్నారులకు ఆనందం, ఆహ్లాదం పంచే విధంగా తయారు చేస్తున్నామని చెప్పారు.ఇప్పటికే పార్కుల్లో ఏర్పాటుచేసిన క్రీడా సామగ్రితో చిన్నారులు ఆనందంగా కేరింతలు కొడుతూ ఆడుకోవడం మనసుకు చాలా సంతోషంగా ఉందని మంత్రి చెప్పారు.జూన్ 12లోగా పాఠశాలలు ప్రారంభమయ్యే సమయానికి నగరంలోని అన్ని పార్కులను కూడా అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి చెప్పారు.రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పార్కులను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశించారని,ఆ మేరకు చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు.నెల్లూరు నగరంలో భూగర్భ డ్రైనేజీ, తాగునీటి కోసం ఈ నెలాఖరులోగా 165 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేయనుందని,ఆ మేరకు పనులు ప్రారంభించేందుకు సంబంధిత ఏజెన్సీ నిర్వాహకులతో కూడా మాట్లాడినట్టు చెప్పారు. ప్రజలకు అవసరమైన అన్ని పనులను పూర్తి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఈ సందర్భంగా మంత్రి పునరుద్ఘాటించారు.మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

నవభూమి
www.navabhoomi.in
9 హైదరాబాద్ శుక్రవారం 07 మార్చి 2025



# ప్లాస్టిక్ వినియోగిస్తే చట్టప్రకారం చర్యలు

**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణంలో ప్లాస్టిక్ అమ్మకాలు చేసిన వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని బాపట్ల మున్సిపల్ కమీషనర్ జి.రఘునాథరెడ్డి హెచ్చరించారు. బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని ప్లాస్టిక్‌ను అధికంగా విక్రయించే దుకాణాలపై వ్యాపార సముదాయాలపై గురువారం సాయంత్రం మునిసిపల్ కమిషనర్‌రఘునాథ రెడ్డి సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గడియార స్తంభం వద్ద గల హెూల్ సేల్ దుకాణాల నందు ఆకస్మిక దాడులు నిర్వహించి అత్యధికంగా సుమారు 1500 కిలోల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోని వ్యాపారస్తులు ఇకనుండి ప్లాస్టిక్ ను వినియోగిస్తే సహించేది లేదన్నారు. పర్యావరణానికి హాని తలపెట్టే ప్లాస్టిక్‌ను అందరం స్వచ్ఛందంగా నిషేధించాలన్నారు. వ్యాపారస్తులు అందరూ సహకరించి బాపట్ల పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత బాపట్లగా తీర్చిదిద్దుకుందామన్నారు. పట్టణ ప్రజలు కూడాను ప్లాస్టిక్ సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను వాడడం మానేసి గుడ్డ సంచులను ఉపయోగించాలని చెప్పారు. ప్లాస్టిక్‌ను మరో మారు వినియోగిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలకు వెనుకాడబోమని కమిషనర్ దుకాణదారులకు హెచ్చరించారు.ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్స్పెక్టర్లు సి.హెచ్.కరుణ,డి.శ్రీనివాసరావు,పురపాలక సంఘ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రైవేటు భవన నిర్మాణ దారుల నుండి 1 శాతం లేబర్ సెస్





**బాపట్ల - నవభూమి:** ప్రభుత్వ మరియు ప్రైవేటు భవన నిర్మాణ దారుల నుండి 1 శాతం లేబర్ సెస్ వసూలు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ జిల్లా కార్మికుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం 1996 ప్రకారం 1% శాత%శీ% లేబర్ సెస్ వసూలు చేయాలని ఆయన అన్నారు. వసూలు చేయబడిన సెస్ ను కార్మిక శాఖకు చలానా రూపంలో అందజేయాలన్నారు. సెస్ వసూలు చేసినా కార్మిక శాఖకు అందటం లేదని ఆయన తెలిపారు. 2 జూన్ 2014 నుండి మంజూరు చేయబడిన పనులకు సంబంధించి నివేదిక తయారు చేసి కార్మిక శాఖకు అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్మిక సెస్ ను 10 లక్షలకు మించి నిర్మించే ప్రైవేట్ భవనాలకు, ప్రభుత్వం నిర్మించే ప్రతి భవనానికి అమలు చేయాలని అధికారులకు ఆయన సూచించారు.జిల్లా పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు పనులను మంజూరు చేసినప్పుడు వాటిని కార్మిక శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. పంచాయతీలలో భవన నిర్మాణాలకు సెస్ వసూలు చేయడం లేదని వాటిని జిల్లా పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. ఈ విధంగా వసూలు చేసిన సెస్ ను వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కేటాయించబడుతుందని ఆయన తెలిపారు. ఈ చట్టం భవన నిర్మాణాలకు మాత్రమే వర్తిస్తుందని ఆయన అన్నారు. కాంట్రాక్టర్లకు నగదు చెల్లించేటప్పుడు 1శాత%శీ% సెస్ జమ చేసుకొని మిగిలిన మొత్తం చెల్లించాలని ఆయన తెలిపారు. ఈ విధంగా వసూలు చేయబడిన సెస్ మొత్తమును ఎప్పటికప్పుడు చలానా ద్వారా కార్మిక శాఖకు జమ చేయాలని ఆయన తెలిపారు. ఎవరు కూడా ఈ చట్టమును విస్మరించకుండా 100 శాత వసూలు చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. వివిధ రంగాలలో పనిచేసే కార్మికుల పేర్లను ఈశ్రం పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ విధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన కార్మికుల యొక్క సంక్షేమానికి లబ్ధి చేకూరే విధంగా ఉంటుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, ఎడి మైన్స్ రాజేష్, వ్యవసాయ మార్కెటింగ్ మేనేజర్ రమేష్, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ, పి4 సర్వేలను పూర్తిస్థాయిలో చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, మార్చి 06 : నవభూమి** జిల్లాలో ఎంఎస్ఎంఈ సర్వే, పి4 సర్వేలను పూర్తిస్థాయిలో చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి గురువారం సాయంత్రం జి.ఎస్.డబ్ల్యు,ఎస్ అంశాలు, ఎంఎస్ఎంఈ సర్వే, పి4 సర్వే, తదితర అంశాలపై ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్ లు, డీఎల్డిఓలు, ఎంపీడీఓలు, ఆయా శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ సర్వేను సకాలంలో పూర్తి చేయాలని, ఇందుకోసం అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు మానిటర్ చేయాలని, వేగవంతంగా ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ ఉన్న పి4 సర్వేను పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు ప్రతిరోజు పూర్తిస్థాయిలో బయోమెట్రిక్ అటెండెన్స్ 100 శాతం నమోదు వేయాలని ఆదేశించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ తక్కువ ఉన్న మండలాలు వెంటనే పురోగతిలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జి.ఎస్.డబ్ల్యు,ఎస్ అంశాలపై సమీక్ష నిర్వహించారు.

## ఈతేరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**బాపట్ల - నవభూమి :** మండలంలోని ఈతేరు గ్రామ పంచాయతీలోని హిందూ స్మశాన వాటిక ప్రహరి గోడ నిర్మాణానికి గురువారం తెలుగుదేశం పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు మాజీ ఎంపీటీసీ కాగిత నాగభూషణకుమారి ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముక్కామల శివ,బెల్లంకొండ వెంకటేశ్వర్లు,అందే పౌలు,మన్నే సాంబయ్య, గ్రామస్తులు తదితరుల పాల్గొన్నారు.



### మాటలు చెప్పకండి

# పేరూరు డ్యాంకు నీరు తీసుకురండి

- రాజశేఖర్ రెడ్డి హయాంలో 40 టిఎంసిల హంద్రీ నీవా కాలువను తెచ్చారు
- జీడిపల్లి అప్పర్ పెన్నార్ లిఫ్ట్ ఇరిగినేషన్ స్కీమ్‌కు 170 కోట్ల నిధులిచ్చాం
- వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి
- పరిటాల హయాంలో చేసింది ఏమీ లేదు



**అనంతపురం మార్చి 06 నవభూమి** పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చే విషయంలో పరిటాల సునీత మాయ మాటలు చెబుతూ ప్రజలను, రైతులను మభ్యపెడుతున్నారని ఇది సమంజసం కాదని 25 ఏళ్లుగా పరిటాల కుటుంబం ఎమ్మెల్యేలుగా మంత్రులుగా ఉన్నారని చేసింది ఏమీ లేదని వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి విమర్శించారు. త్వరలో హంద్రీ నీవా కాలువకు నీళ్లు సరఫరా బంద్ చేస్తారంటూ ప్రచారం సాగుతున్న నేపథ్యంలో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిఘాటుగా స్పందించారు. శ్రీశైలం డ్యాంలో ఇంకా 70 టీఎంసీల నీటి నిలువ ఉంది. రెండు తెలుగు రాష్ట్రాలు రోజూ అర టీ ఎం సీ నీటిని వినియోగిస్తున్నాయి. ఈ లెక్కన 140 రోజుల వరకు వచ్చే అవకాశం ఉంటుంది. పేరూరు డ్యాంకు నీళ్లు నింపేందుకు అన్ని అవకాశాలూ ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను కలిసిన పేరూరు డ్యాంకు నీళ్లు ఇవ్వాలని పరిటాల సునీత అడగలేదు. వైఎస్ జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వరుసగా మూడేళ్లు పేరూరు డ్యాంను నీటితో నింపాం. ఈ డ్యాంను నింపకపోతే రాబోయే ఎండాకాలంలోనియోజకవర్గంలో వందలాది గ్రామాలు కనీసం తాగునీటికి కూడా తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయి .భూగర్భజలాలు అడుగంటిపోతాయి. దీనిపై పరిటాల సునీత నియోజకర్గంలోని ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. పేరూరు డ్యాంకు నీళ్లు నింపడం వల్ల రామగిరి, కనగానపల్లి, రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లో భూగర్భజలాలుపెరుగుతాయి. 10 వేల ఎకరాల సాగుకు నీళ్లు పారతాయి. దాదాపు 10 వేలమంది రైతులకు మేలు జరుగుతుంది. ఇంతటి ప్రాధాన్యత ఉన్నా...ఎందుకు నీళ్లు ఇవ్వడం లేదో పరిటాల సునీత సమాధానం చెప్పాలి. నీళ్లిచ్చే అవకాశం ఉండికూడా పట్టించుకోవడం లేదు. రొద్దం మండలం తురలాపట్నం వంకలో నీళ్లు వదిలితే పేరూరు డ్యాంకు చేరుకుంటాయి. వంకలో ఇప్పటికీ తేమ ఉంది. నీళ్లు వదిలితే నేరుగా డ్యాంకు వెళ్తాయి. కరెంటు ఖర్చు తప్ప ఇతర ఖర్చులేమీ ఉండవు. ఇంతటి అవకాశం ఉండికూడా ఎందుకు పరిటాల సునీత కు మనసు రావడం లేదు.పేరూరు డ్యాంకు నీళ్లు ఇవ్వాలనే డిమాండ్ రైతుల నుంచి మొదలవగానే మరమ్మతుల పేరుతో ఉన్న గేట్లను తొలిగించారు. ఉన్న నీటిని కిందకు వదిలేశారు.రైతులపై కక్ష తీర్చుకునేలా పరిటాల సునీత వ్యవహరిస్తున్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం లో 40 టిఎంసిల హంద్రీ నీవా కాలువను తెచ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాటిని 83 టిఎంసిలుగా పెంచారు. పేరూరు డ్యాంకు నీళ్లిచ్చాం. పిఎబిఆర్ నుంచి 90 కోట్లతో మంచి నీటి పైపులైను పనులను మేమే తెచ్చాం. జీడిపల్లి అప్పర్ పెన్నార్ లిఫ్ట్ ఇరిగినేషన్ స్కీమ్‌కు 170 కోట్ల నిధులిచ్చాం. మీ హయాంలో చేసిందేమీలేదు. రూపాయి ఖర్చు లేకుండా కనీసం నీళ్లివ్వడానికి ఎందుకు వెనుకడుగు వేస్తున్నావు అని పరిటాల సునీతను మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ప్రశ్నించారు.

# సూపర్ సిక్స్ హామీలను అమలు చేయండి

- కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం
- శాసనమండలిలో గళంవిప్పిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు,మర్చి 6,(నవభూమి)::** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉద్యోగులకు,అన్ని వర్గాల ప్రజలకు ఎలాంటి భరోసా దక్కలేదని,తీవ్ర అన్యాయం జరిగిందని,రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలని ఏపీ శాసనమండలిలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గళంవిప్పారు.ఏపీ శాసనమండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు.ముఖ్యంగా ఉద్యోగులకు ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున కూటమి నేతలు హామీలు గుప్పించారని,అయితే ఈ రోజు బడ్జెట్ లో ఉద్యోగులకు ఎలాంటి నిధుల కేటాయింపులు జరపకుండా వారిని ప్రభుత్వం నిలువునా దగా చేసిందన్నారు.ఉద్యోగులకు ఇస్తామన్న ఐఆర్,డి ఎ అమలు చేయడంలో జాప్యం చేస్తున్నారని,పిఆర్ సి అమలు చేసేందుకు కమిటీ వేస్తామని చెప్పి ఇప్పటి వరకు కమిటీ వేస్తున్నట్లు ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడం ఉద్యోగులను మోసం చేయడమేనాన్నారు.కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా వైసీపీ ప్రభుత్వం ఐ ఆర్,పిఆర్ సి అమలుచేసి ఉద్యోగులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం బడ్జెట్ లెక్కల్లో ఉద్యోగులకు సంబంధించిన చెల్లింపుల్లో 8 కోట్ల రూపాయలను తగ్గించి చూపించారని,ఇది ఎలా సాధ్యమని,ఉద్యోగులు కూడా దీనిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.డి.ఎ,పిఆర్ సి బకాయిలు,పిఎఫ్,ఏపీ జి ఎల్ ఐ బకాయిలను క్లియర్ చేస్తామని,ఎక్కడ బడ్జెట్ కేటాయింపుల లెక్కల్లో ఉద్యోగులకు ఎక్కడ హామీ దక్కలేదన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బడ్జెట్లో మార్పులు చేసి,ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు దిశగా చర్యలు చేపట్టాలని కోరారు.అలాగే 2004 సెప్టెంబర్ ఒకటికి ముందు ఏపీలో 11వేల మంది ఉద్యోగుల నియామకం జరిగిందని,వారందరికీ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సిపిఎస్ రద్దు చేసి, ఓ పి ఎస్ పెన్షన్స్ స్కీమ్ అమలు చేయాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.90 శాతం ప్రక్రియ పూర్తయిన 7వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని కోరారు..వారిని రెగ్యులరైజ్ చేసినప్పటికీ ప్రభుత్వం మీద ఎలాంటి ఆర్థిక భారం పడదని,గత ప్రభుత్వంలో వారి వేతనాలను కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి గణనీయంగా పెంచారని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులను పట్టించుకోని వారిని,రెగ్యులరైజ్ చేయాలని కోరారు.ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలకు సంబంధించి ఆరు క్వార్టర్స్ బకాయిలు చెల్లించాల్సి ఉందని,వాటిని తక్షణమే చెల్లించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.కూటమి ప్రభుత్వ చర్యలు మూలంగా వాలంటీర్లు అందరూ రోడ్డున పడ్డారని,వారందరికీ నిరుద్యోగ భృతి అందించడం లేదా వారికి ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఆడబిడ్డ నిధి ఇస్తామని అటు మహిళలను కూడా ఈ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసరా చేయూత పథకాలతో మహిళలను ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు.తక్షణమే కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేసి మహిళలను ఆదుకోవాలని కోరారు.2023-24 ఏడాదిలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్ని పథకాలను అమలు చేసి కూడా కేవలం 73 వేల కోట్ల రూపాయలు మాత్రమే అప్పులు చేస్తే 2024-25 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం ఎలాంటి పథకాలు అమలు చేయకుండా 98 వేల కోట్ల రూపాయల అప్పులు చేసిందని ఆరోపించారు.అలాగే 2025-26 కు 1 లక్ష 4 వేల కోట్ల రూపాయల అప్పును బడ్జెట్లో చూపడం జరిగిందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలోనే మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతాం

- రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు



అడిషనల్ కమిషనర్ నందన్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు,తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు,మార్చి 6,(నవభూమి)::**నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 48 పాఠశాలలను అన్ని రకాలుగా బలోపేతం చేసి రాష్ట్రంలోనే మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.గురువారం నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని విద్య,సంక్షేమ వార్డు కార్యదర్శులతో మంత్రి నారాయణ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వారు చేసే విధులు,వారి సమస్యలను ఆలకించి మరింత మెరుగ్గా ప్రజలకు సేవలందించేందుకు సూచనలు అందించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 34 ప్రాథమిక పాఠశాలలు,ఒక ప్రాథమికోన్నత పాఠశాల,13 ఉన్నత పాఠశాలలు కలిపి మొత్తం 48 పాఠశాలల్లోని 304 తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి తరగతికి ఒక ప్రత్యేక టీచరు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటరాక్టివ్ బోర్డుల ద్వారా విజువల్స్ తో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించుటకు ఉపాధ్యాయులకు తగిన శిక్షణ నిస్తామన్నారు. అలాగే అన్ని పాఠశాలల్లోని ఆట స్థలాలను ఆధునికరిస్తామని,అవసరమైన ఆట వస్తువులు, జిమ్ ఎక్విప్మెంట్ అందిస్తామన్నారు.అదేవిధంగా ప్రతి సచివాలయ విద్యాకార్యదర్శి తన పరిధిలోని పాఠశాలల్లో అవసరమైన వసతులు గురించి విచారించి,నివేదికలు ఇవ్వాలని సూచించారు. నియోజకవర్గంలోని పాఠశాలలను రాష్ట్రంలోనే మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ,



## పీఎస్‌కే నర్సింగ్ కళాశాలలో సఖి వన్ స్టాప్ సెంటర్ కార్యక్రమం



**బాపట్ల - నవభూమి :** పట్టణంలోని రామకృష్ణపురం పిఎస్‌కే నర్సింగ్ కళాశాలలో సఖి వన్ స్టాప్ సెంటర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఎస్‌కే నర్సింగ్ కళాశాల ఛైర్మన్ పేర్లి సునీల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో ఎవరైతే బాధిత మహిళలు ఉన్నారో వారు ఈ సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా ఆశ్రయం పొంది, పోలీసు న్యాయ శాఖల ద్వారా న్యాయం పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ కౌన్సిలర్ శిరీష్, సైకో సోషల్ కౌన్సిలర్ బేబీ, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఉష రాణి కళాశాల సిబ్బంది సుష్మా, అంజమ్మ, వాసంతి, రత్నాకర్ నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలి

## క్రైమ్ సిఐ రమణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం





**గుడివాడ పట్టణం06 నవభూమి:-**కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పి ధీరజ్ వినిల్ పర్యవేక్షణలో లిఇంటర్నేషనల్ ఉమెన్స్ డేలి పురస్కరించుకుని ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని గుడివాడ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు.స్థానిక గుడివాడ పట్టణ సిసిఎస్ పోలీస్ స్టేషన్ సిఐ ఈ.రమణమ్మ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే పురస్కరించుకుని విద్యార్థులకు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లోని వివిధ విభాగాలు లిక్రైమ్ ఎల్ హెచ్ ఎం ఎస్ సిస్టమ్స్ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ సెల్ఫోన్ వినియోగంలి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగించి విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలని విద్యార్థినిలు ఎటువంటి సమస్యలు ఉన్న టోల్ ఫ్రీ నెంబర్స్ కి మరియు పోలీస్ స్టేషన్ పోలీస్ వారికి లిశక్తి టీమ్లకిలి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని మరియు విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసవ్వకుండా ఉండాలని సైబర్ క్రైమ్ మోసాలు గురించి పూర్తి అవగాహన పొంది ఉండాలని వివరించారు వారికి అత్యవసర నెంబర్లు ఇచ్చి వాటి గురించి తెలియజేశారు ఈ సందర్భంగా లిగుడివాడ సిసిఎస్ సీఐ రమణమ్మలి వారి సిబ్బంది విద్యార్థినిలకు వివరించి లిఇంటర్నేషనల్ ఉమెన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు

## సింగరకొండ దేవస్థానాన్ని పరిశీలించిన డీఎస్పీ మహమ్మద్ మొయిన్

**సింగరకొండ, మార్చి 6 (నవభూమి)** సింగరకొండ లోని ఈనెల 14వ తేదీన జరిగే సింగరకొండ తిరునాళ్లపై తాసిల్దార్ శ్రీ చరణ్ అధ్యక్షతన గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్పి మహమ్మద్ మెయిన్ పాల్గొని మాట్లాడారు. ప్రభల నిర్వహకులు ఆర్కెస్ట్రా, ఆర్టిస్టుల వివరాలను తప్పనిసరిగా తమకు తెలియజేయాలని అన్నారు. ప్రభలపై అశ్లీల నృత్యాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. చిన్నగంజాం తిరునాళ్లను ఆర్డీవో చంద్రశేఖర్ సహకారంతో సమర్థవంతంగా ఇప్పుడు సింగరకొండ తిరుణాళ్లను కూడా అదే స్ఫూర్తితో విజయవంతంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసినట్లు డీఎస్పీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్, సీఐ సుబ్బరాజు, దేవాదాయ ఈవో తిమ్మా నాయుడు, ఆయా శాఖల





నవభూమి
www.navabhoomi.in
10 హైదరాబాద్ శుక్రవారం 07 మార్చి 2025

# ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు.. మంత్రి నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు




**అమరావతి:(నవభూమి):** కళాశాల విద్యార్థుల ఆత్మహత్యలపై శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నించారు. వారి ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. విద్యాసంస్థల్లో పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని అన్నారు. పలు సమస్యలతో పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ర్యాగింగ్, ఒత్తిడి, ఫీజుల చెల్లింపు వల్ల ఎక్కువగా పిల్లలు ఆత్మహత్యలకు కారణాలవుతున్నాయన్నారు. పాఠశాల విద్యలోనూ మానసికంగా వేధిస్తున్నారనే అంశాలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు.స్కూళ్లలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. పిల్లల్లో విద్యాపరంగా ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు తీసుకువస్తున్నామని తెలిపారు. ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. ఆత్మహత్యలపై నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలపైనా ఉందని చెప్పారు. ఆత్మహత్యల విషయమై ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందన్నారు. ప్రభుత్వం కంటే ప్రైవేటు విద్యాసంస్థలు బాగుంటాయనే ప్రచారం బయట ఉందని.. ఇది సరైనది కాదని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలకు 12 లక్షల మంది పిల్లలు దూరమయ్యారని అన్నారు. చాలా మంది ప్రైవేటు విద్యా సంస్థలవైపు వెళు_న్నారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, టీచింగ్ స్టాఫ్ పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## నూతన పెన్షన్ కోసం ఎదురు చూపులు

**ప్రభుత్వం వచ్చి 9 నెలలైన పెన్షన్లపై స్పందన నిల్**

**ధరఖాస్తు చేసుకోవడానికి కూడా అవకాశం ఇవ్వని ప్రభుత్వం**


**కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన వెంటనే పలు రకాల పెన్షన్లు పెంచిన ప్రభుత్వం**






**కాశినాయన మార్చి 06 (నవభూమి)** నూతన ప్రభుత్వంలో నూతన పెన్షన్లు ఇస్తారని గంపెడాశలతో ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నిరాశ ఎదురవుతుంది. గత సంవత్సరం 2024 జనవరి నుంచి నూతన పెన్షన్లు మంజూరు చేయకపోవడంతో వృద్ధులు , వికలాంగులు , వితంతువులు , ఒంటరి మహిళలకు , నూతన పెన్షన్లు ఎప్పుడు మంజూరు చేస్తారని ఆశగా ఎదురు చూస్తున్నారు. గత వై ఎస్ ఆర్ ప్రభుత్వము చివరిలో ధరఖాస్తు చేసుకున్న ధృవీకరణ పత్రాలను కూడా ఆయ సచివాలయం సిబ్బంది పరిశీలించి ఆన్ లైన్ చేయకపోవడంతో , నూతనముగా పెట్టుకున్న వారు కూడా మొదటి నుంచి సచివాలయం చుట్టూ తిరగవలసిన పరిస్థితి ఏర్పడింది. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు ప్రతి రోజూ సచివాలయం చుట్టూ తిరుగుతు తమ పత్రాలను అందజేశాము ఎందుకు పెన్షన్ మంజూరు చేయలేదనీ సచివాలయం సిబ్బందితో వాగ్వాదం దిగుతున్న సంఘటనలు జిల్లా మరియు మండల వ్యాప్తంగా జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వము అధికారంలో కి వచ్చి 9నెలలు అయినప్పటికీ నూతనంగా పెన్షన్లు మంజూరు చేయకపోవడంపై అనాధికరికంగా పెన్షన్లు పొందిన వారిని తొలిగిస్తుడంతో ప్రభుత్వము పై కొంత ప్రజల్లో వ్యతిరేకత కనిపిస్తుంది. అనాధికారికంగా తీసుకున్న వారి పెన్షన్లు తొలిగిస్తున్నపటికి నూతన పెన్షన్లు ఎందుకు మంజూరు చేయడం లేదని గ్రామ వార్డు సచివాలయం సిబ్బందిని లబ్దిదారులు నిలదీస్తున్నారు. ప్రస్తుతం దరఖాస్తు చేసుకుంటాము అంటే అవకాశం లేదని సచివాలయం సిబ్బంది చెబుతున్నారని నూతన పెన్షన్లు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వము అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. మండలంలో వందల సంఖ్యలో లబ్దిదారులు ఉన్నపటికీ వారి ఆశలు నిరాశగా మిగులుతుంది. ప్రతి లబ్దిదారులు సంబంధిత ధృవీకరణ పత్రాలను గ్రామ వార్డు సచివాలయం ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. గ్రామ వార్డు సచివాలయల్లో దరఖాస్తు పత్రాలను మండల పరిషత్ కార్యాలయం ద్వారా డి ఆర్డీ ఏ కార్యాలయం కు చేరుకొని పరిశీలిన అనంతరము రాష్ట్ర కార్యాలయంలోకి వెళ్తాయి . అక్కడ పరిశీలన అనంతరం నివేదికలను సర్దుబాటు బట్టి ఎంత మందికి పెన్షన్ దారులకు మంజూరు చేయలనేది ప్రభుత్వము నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న పెన్షన్లు ఇంకా పెండింగ్ లోనే ఉన్నట్లు సమాచారము . కూటమి ప్రభుత్వము అధికారంలో వచ్చాక వృద్ధులకు రూ 4 వేలు , దివ్యాంగులకు రూ 6 వేలు , దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ,మంచానికి పరిమితమైన వారికి , డయాలసిస్ రోగులకు రూ 15 వేలు , కూటమి ప్రభుత్వం నగదు రూపంలో లబ్ధిదారులకు అందజేస్తుంది. ఏదైనపటికి నూతన పెన్షన్ దరఖాస్తులను ఆన్ లైన్ త్వరగా చేయాలని మరియు గతంలో ఉన్న దరఖాస్తులను పున : పరిశీలించి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని లబ్దిదారులు కోరుతున్నారు

## పోసానికి ఓ కేసులో షాక్.. రెండు కేసుల్లో ఊరట



**అమరావతి, (నవభూమి):** సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి ఆదోని కేసులో ఎదురుదెబ్బ తగులగా.. మరో రెండు కేసుల్లో స్వల్ప ఊరట లభించింది. తనపై పెట్టిన కేసులను కొట్టివేయలంటూ పోసాని కృష్ణ మురళి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు (గురువారం) హైకోర్ట్‌లో విచారణ జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వారి కుటుంబ సభ్యులపై అసభ్యకర వ్యాఖ్యలు, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వ్యవహారంలో రాష్ట్ర వ్యాప్తంగా పోసానిపై కేసులు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో తనపైన రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన ఐదు కేసులను కొట్టివేయాలంటూ పోసాని కృష్ణ మురళి క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు విచారణ జరిపింది.ఆదోని పోలీసులు నమోదు చేసిన కేసులో ఇప్పటికే పీటీ వారెంట్ అమలు అయినందున పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ఇక విశాఖలోని పద్మనాభం పోలీస్ స్టేషన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా సూళ్ళూరు పేట, శ్రీకాకుళం జిల్లా పాతపట్నం, అనంతపురం పోలీసులు నమోదు చేసిన కేసులలో పీటీ వారెంట్ అమలు కాలేదని అడిషనల్ అడ్వకేట్ జనరల్ నివేదించారు. ఈ నాలుగు కేసులకు సంబంధించి పిటిషనర్ విషయంలో తొందరపాటు చర్యలు వద్దని సూచించింది. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3)కి అనుగుణంగా నడుచుకోవాలని పోలీసులకు హైకోర్ట్ స్పష్టం చేసింది.

## పారిశుధ్య మనేది ఆరోగ్యం, జీవన ప్రమాణాలకు అత్యంత కీలకం

**అమలాపురం మార్చి 6(.నవభూమి ప్రతినిధి)** పారిశుధ్యం అనేది ఆరోగ్య జీవన ప్రమాణాలకు అత్యంత కీలక మైన అంశంగా గుర్తించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు.గురువారం పాశర్లపూడి గ్రామము నందు జాతీయ రహదారి 216 రోడ్డు నిర్మాణంలో సేకరించిన భూములను జిల్లా కలెక్టర్ ఆర్డిఓ కె మాధవిలు తనిఖీ చేశారు భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులు ఫిర్యాదుదారులతో భూసేకరణ సమస్యలపై చర్చించారు.అనంతరం పాశర్లపూడి గ్రామపంచా యతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం డంపింగ్ యార్డ్ ప్రాంతా లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు గ్రామ పారిశుధ్య మెరుగుదల అభివృద్ధికి సూచికలన్నారు శాస్త్రీయ దృక్పథంతో ఘనవ్యర్థాలను నిర్వహించ డంలో చెత్త నుంచి సంపద తయారీ లో జిల్లాను ఆదర్శ ప్రాయంగా నిలపడానికి పంచాయతీ శాఖ అధి కారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. తయారీ కేంద్ర పని తీరుపై క్షేత్రస్థాయి పారి శుధ్య సిబ్బందిని వివ రాలు అడిగి తెలుసు కున్నా రు. ప్రభు త్వం వ్యక్తిగత, గ్రామ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరిస్తూ అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తుందని గ్రామీణ ప్రాం తాలలో ప్రజలు ఎదు ర్కొంటున్న ప్రధాన సమ స్యలలో అపరిశుభ్రత మూలంగా అనారో గ్యాల బారిన పడకుండా ఎప్ప టికప్పుడు తడి, పొడి ,ప్లాస్టిక్ వ్యర్థాలను ఈ యొక్క కేంద్రాలకు తరలిస్తూ విభ జించి వానపాములతో వర్మీ కంపోస్టును, ప్లాస్టిక్ ను నేరుగా లేదా కరిగించి విక్రయాలు నిర్వహణ కొరకు గ్రామ పంచాయితీలలో సంపద తయారీ కేంద్రాలు నిర్వ హణ ద్వారా గ్రామాలను అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సూచిం చారు. గ్రామాలకు వెళ్లే రోడ్డు ఇరువైపులా మార్జి న్లలో చెత్తాచెదారాలు వేయ డం ద్వారా ప్రజలు అనా రోగ్యం పాలు కాకుండా నేరుగా డంపింగ్ యార్డుకు చెత్తాచెదా రాలను తరలించాలన్నారు. అదనపు ఆదాయాన్ని వర్మి కంపోస్ట్ తయారీ ద్వారా పంచా యతీలు ఆర్జించాలని సూచించారు.గ్రామ పంచాయితీలు అదనపు ఆదాయాన్ని సమకూర్చు కునేందుకు ఇదొక చక్కటి ఆదాయ మార్గమన్నారు.వ్యర్థాలను వేరుగా చేసి సేంద్రీయ ఎరువుగా వానపాముల సహకారంతో తయారు చేయడం ద్వారా ఇప్పటికే చాలా పంచాయితీలు ఆర్థిక పరిపుష్టిని సాధిస్తున్నాయ న్నారు .ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె మాధవి . జిల్లా పంచాయితీ అధికారి శాంత లక్ష్మి, తాసిల్దార్ సుబ్రహ్మణ్య ఆచారి, పంచాయతీ రెవెన్యూ సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్ మహేష్ కుమార్



## మహిళా సాధికారతకు భద్రతకు అధిక ప్రాధాన్యత



**అమలాపురం మార్చి 6 .(నవభూమి ప్రతినిధి)** ప్రభుత్వాలు మహిళా భద్రత, సాధికారతకు అత్యంత ప్రాధాన్య మిస్తసందని అంబెద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి అన్నారు. వివిధ పథకాల ఫలాలను స్త్రీ శక్తికి చేరువచేసి, వారిని సమగ్రాభివృద్ధి దిశగా . నడి పించేలా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రభుత్వ దార్శనికతకు అనుగు ణంగా వివిధ శాఖల సమష్టి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఆమె సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్డిఏ మెప్మా, వైద్య ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమం, పరిశ్రమలు తదితర శాఖల అదికారులతో సమావేశం నిర్వహించారు, శాఖల వారీగా కార్యాచరణను వివరించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తోందని జిల్లా స్థాయి కార్యక్రమం స్థానిక సత్యనారాయణ గార్డెన్స్ నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. గౌరవ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచే యాలన్నారు. వివిధ శాఖల పరిధిలో మహిళాభివృద్ధికి అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలపై మహిళలను జాగృ తం చేసి. వాటిని సద్వి నియోగం చేసుకునేలా ముందుకు నడిపించేం దుకు స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. డిఆర్డీఏ,మహిళా శక్తిని, యుక్తిని చాటిచెప్పేలా మహిళా దినోత్సవ వేడుకలు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజయవంతం చేసేం దుకు గ్రామీణాభివృద్ధి మెప్మా, జిల్లా పరిశ్రమల కేంద్రం, మహిళా శిశు సంక్షేమ%శీ% వివిధ శాఖల అదకారులు మహిళా కేంద్రీకృత కార్యక్రమాల నిర్వహణకు సిద్ధం కావా లన్నారు. మహిళా మణులతో స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఏర్పాటు చేయడంతో పాటు వారిని సన్మానించాలన్నారు. మహిళా సాధికారతను ప్రతిబిం బించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో సూర్య ఘర్ డ్వాక్రా ఉత్పత్తులు, విశ్వకర్మ యోజన, పోషకాహారం, ప్రత్యేక స్టాళు ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళల భద్రత కూడా అత్యంత ప్రాధాన్య త అంశం కాబట్టి ఆదిశగా వినూత్న ఆలోచనలతో కార్యక్రమాలు అమలుకు చొరవ తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. స్వీయ రక్షణపై మహిళలకు అవగాహన కల్పించే కార్యక్రమాల పైనా దృష్టిసారించాలని ఆదేశించారు. లైన్ డిపార్ట్మెంట్ ప్రతినిధులు ప్రణాళికా బద్దంగా వ్య వహరించాలన్నారు. బ్యాంకు లింకేజీ మద్దతు, ప్రకృతి సేద్యం ఉత్ప త్తులు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ చిరుధాన్యాల విలువ ఆధారితం, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చేయూ తనిచ్చే పథకాలు, కార్య క్రమాలు పోషణ భద్రత, సీఎం విశ్వకర్మ, యోజన పీఎంఈజీపీ వంటి పథ కాలు లఖ్పతిదీదీ, డ్రోన్ దీదీ తదితరాలకు సంబం ధించిన స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు.మహిళల భద్రతకు వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరి జ్ఞానం వంటి వాటిపైనా దృష్టి సారించాలని ప్రత్యేక అవగాహన ర్యాలీల నిర్వహణకూ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆ ర్డిఏ పిడి శివశంకర్ ప్రసాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం ఏడి శివరాం ప్రసాద్, ఎల్ డి ఎం కేశవ వర్మ, ఐ సి డి ఎస్, పి డి శాంతి కుమారి ఏపీ ట్రాన్స్కో ఎస్సీ రాజ బాబు తదితరులు పాల్గొ న్నారు.

## రోడ్లపై వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించండి


అదనపు కమిషనర్ వైఓ నందన్

**నెల్లూరు,మర్చి 6,(నవభూమి)::** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ వాహనాల ద్వారా మాత్రమే వ్యర్థాలను సేకరించాలని,బహిరంగ ప్రదేశాల్లో రోడ్లపై వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని అదనపు కమిషనర్ వై.ఓ.నందన్ పారిశుద్ధ్య విభాగం వారిని ఆదేశించారు.పారిశుద్ధ్య విభాగం వారాంతపు సమీక్ష సమావేశాన్ని కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ విధుల నిర్వహణలో మేస్త్రీలు అందరూ తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని,కార్మికులందరూ ఆప్రాన్ లను ధరించాలని ఆదేశించారు. నిర్దేశించిన సమయానికి ప్రతి ఒక్కరూ తమ సచివాలయం పరిధిలో విధులలో హాజరుకావాలని సూచించారు.దోమలు లేని నగరంగా,డస్ట్ ఫ్రీ నగరంగా నెల్లూరును రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో తమ విధులను నిర్వర్తించాలని సూచించారు.పారిశుద్ధ్య విభాగం, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమన్వయంగా ఉంటూ సచివాలయాల పరిధిలో పారిశుధ్య నిర్వహణ పనులను ప్రణాళిక బద్దంగా నిర్వహించాలని తెలియజేశారు.బహిరంగ ప్రదేశాల్లో వ్యర్ధాలు వేసే వారికి జరిమానాలను విధించి, వసూలు చేసిన ఆయా మొత్తాలను సంబంధిత కార్యాలయంలో నిర్దేశించిన సమయానికి జమ చేయాలని తెలిపారు. నిర్దేశించిన సమయానికి వార్డు సచివాలయ పరిధిలో మస్టర్ కేటాయించి విధులకు హాజరయ్యేలా సంబంధిత సెక్రటరీలు పర్యవేక్షించాలని సూచించారు.నగరవ్యాప్తంగా ఉన్న బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ఆయా ప్రాంతాలను శుభ్రం చేసి తిరిగి అక్కడ వ్యర్థాలు వేయకుండా సంబంధిత కార్యదర్శులు బాధ్యత వహించాలని అదనపు కమిషనర్ ఆదేశించారు.నిషేధిత సింగల్ యూజ్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయం,రవాణా,నిల్వ తీవ్రమైన నేరాలుగా అవగాహన కల్పించి సచివాలయాల పరిధిలోని దుకాణాల నిర్వాహకులను హెచ్చరించాలని సూచించారు.ఇంటింటి చెత్త సేకరణకు కార్పొరేషన్ కు పది కోట్ల రూపాయల ఖర్చు అవుతోందని, మేస్త్రీలు, కార్మికులంతా నిబద్ధతగా తమ విధులను నిర్వర్తించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు.అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి జరిమానాలను విధించాలని, అదేవిధంగా ప్రతి సచివాలయ పరిధిలో జె.సి.బి, ట్రాక్టర్ల సహాయంతో ఖాళీ స్థలాల యజమానుల ఖర్చుతో పారిశుద్ధ్య నిర్వహణ పనులను చేపట్టాలని తెలియజేశారు.స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రజలందరి చేత అభిప్రాయ సేకరణ జరిపించాలని అదనపు కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య,శానిటేషన్ సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు,మేస్త్రీలు,సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.



## రాజధాని అమరావతి ఘోస్ట్ సిటీ.. మరోసారి విషం కక్కిన వైసీపీ నేతలు..



**అమరావతి:(నవభూమి):** ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో రాజధాని అమరావతి అంశం రసాభాసగా మారింది. బడ్జెట్ కేటాయింపులపై సభలో మాట్లాడిన వైసీపీ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. అమరావతి నిర్ణయం, అభివృద్ధిపై ఆయన తీవ్ర అభ్యంతరకర వాఖ్యలు చేశారు. రాజధానిని గోస్ట్ సిటీతో పోల్చడంపై మంత్రులు కొల్లు రవీంద్ర, పార్థసారథి, అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిపై వైసీపీ వైఖరిని తీవ్రంగా ఖండించారు. రాజధానిపై ఫ్యాన్ పార్టీ నేతలు విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.“ఆంధ్రప్రదేశ్ మధ్యలో రాజధాని అమరావతి నగరం ఉంటుందని కొందరు చెబుతున్నారు. ఆస్ట్రిచ్ పక్షిలాగా ఎందుకు లేనిపోనివన్నీ పెట్టుకుంటారు. అమరావతి నగరాన్ని కట్టలేరు, అది సాధ్యం కాదు. నగరాలను నిర్మించలేం, వాటంతట అవే అభివృద్ధి చెందాలి. అమరావతి అనేది ఇటుకలు, సిమెంట్‌తో కట్టేది కాదు. కొత్తగా నగరాలను కట్టడం అనేది సాధ్యం కాదు. ఒకప్పుడు బర్మా దేశం క్యాపిటల్‌ను కట్టుకుంది. ఇప్పుడు అక్కడ బిల్డింగులే తప్ప మనుషులు లేరు. బర్మా దేశం రాజధానిని ఘోస్ట్ సిటీ అంటున్నారు. మాకు(వైసీపీ) అమరావతి రాజధానిగా అంగీకారం కాదు. అమరావతికి ఎవరైనా పారిశ్రామికవేత్తలు వస్తారా?. రాజధాని వల్ల ఉపాధి, ఉద్యోగాల కల్పన సాధ్యం కాదు. హైవేలు, రన్ వేలు, రోడ్ వేలు, వాటర్ వేలు ఉన్నాయా?” అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు.

## మాధవా.. ఏమిటిదంతా..!



**అనంతపురం (నవభూమి):** మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నగరంలో హంగామా చేశారు. విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసుల ఎదుట బుధవారం హాజరు కావాల్సిన ఆయన.. తన ఇంటి వద్దకు ఉదయం పదుల సంఖ్యలో కార్లను తెప్పించుకున్నారు. అనుచరులతో డీజిల్, పెట్రోల్ పట్టించారు. వాటిని పల్లెలకు పంపి జనాలను రప్పించుకున్నారు. ఇంటి వద్ద షామియానా ఏర్పాటు చేసి.. భోజనం పెట్టారు. మాజీ ఎంపీ రంగయ్య, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, వైసీపీ నాయకులు మహానందరెడ్డి, ధనుంజయ యాదవ్ తదితరులు ఆయన ఇంటి వద్దకు వచ్చారు. అనంతరం మాధవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడి, భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. జడ్పీ కార్యాలయం వద్ద వైఎస్సార్,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన తీరుతో ట్రాఫిక్ జామ్ అయింది. అక్కడి నుంచి గుత్తిరోడ్డు మీదుగా వెళ్లి సోములదొడ్డి వరకు వెళ్లారు. పోలీసులు వార్నింగ్ ఇవ్వడంతో అక్కడి నుంచి మూడు, నాలుగు వాహనాలు మినహా అన్నీ వెనుదిరిగాయి.విప్లవం తప్పదు..ఇంటి నుంచి బయలుదేరేముందు మాధవ్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో పౌరుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ప్రభుత్వం తిరుగుబాటు, విప్లవం తప్పదని అన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తే... న్యాయ వ్యవస్థ ద్వారా ఎదుర్కొంటామని అన్నారు. పోలీసు విచారణకు వెళతానని, చట్టాలను గౌరవిస్తానని అన్నారు. వర్క్‌లోడ్ కారణంగా విజయవాడకు వెళ్లడం ఆలస్యమైందని అన్నారు. ఈ రోజు లేదా రేపు విజయవాడ చేరుకుంటానని అన్నారు. సైబర్ క్రైం పోలీసస్టేషనకు వెళ్లి సీఐ ఎదుట విచారణకు హాజరవుతానని అన్నారు. తొమ్మిది నెలల్లోనే సంక్షేమ పథకాల వైపు చూడకుండా అరెస్టులపై టీడీపీని నడుపుతున్నారని విమర్శించారు. ఎప్పుడో మూడు నాలుగేళ్ల నాటి కేసులో నోటీసిచ్చారని, దీనికి సంజాయిషీ ఇస్తానని అన్నారు. రేపు అనేది ఒకటి ఉంటుందని, అప్పుడు కూడా చట్టం తన పని తాను చేసుకుపోతుందని హెచ్చరించారు. రూల్ ఆఫ్ లా అందరికీ ఒకేలా వర్తింపజేయాలని మాజీ ఎంపీ రంగయ్య అన్నారు. తప్పు ఎవరు చేసినా శిక్షించాలని అన్నారు. అధికారపార్టీలో ఉంటే ఒకలా, ప్రతిపక్షంలో ఉంటే మరోలా చూడకూడదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోక్సో కేసు బాధితుల పేర్లు చెప్పిన అందరికీ నోటీసులివ్వాలని డిమాండ్ చేశారు.

## ఏడు వేల కేసుల రాజీనే లక్ష్యం

**అనంతపురం (నవభూమి):** జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 8న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలతలో ఏడు వేల కేసులను రాజీ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా న్యాయాధికారి శ్రీనివాస్ అన్నారు. తన చాంబర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్‌తో కలిసి మాట్లాడారు. చివరి జాతీయ లోక్అదాలతలో 6వేలకు పైగా కేసులు పరిష్కారమ య్యాయన్నారు. ఇక్కడ తీర్పు సుప్రీం కోర్టు తీర్పుతో సమానమన్నారు. జాతీయ లోక్ అదాలతదే అంతిమ తీర్పు అని, పై కోర్టుకు వెళ్లే అధికారం ఉండదన్నారు. కక్షిదారులు అనవసరంగా డబ్బు ఖర్చు పెట్టుకోకుండా త్వరగా న్యాయం పొందడానికి ఇదొక మంచి అవకాశమున్నారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల పరిధిలోని కోర్టులలో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కేసులను జాతీయ లోక్ అదాలతలో రాజీ చేస్తామన్నారు.

